వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
శుక్రవారం, జనవరి 9, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## పాకిస్థాన్ జాతీయతను దాచి ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగం... మహిళా టీచర్‌పై కేసు

పాకిస్థాన్ జాతీయురాలై ఉండి, ఆ విషయాన్ని దాచిపెట్టి ప్రాథమిక విద్యా విభాగంలో ఉద్యోగం పొందిన మహిళా ఉపాధ్యాయురాలిపై ఉత్తరప్రదేశ్ పోలీసులు కేసు నమోదు చేశారు. రాంపూర్ ప్రాంతానికి చెందిన మహిరా అక్తర్ అలియాస్ ఫర్జానా అనే మహిళ 1979లో పాకిస్థాన్ వ్యక్తిని వివాహం చేసుకున్నారని పోలీసులు తెలిపారు. ఆ తరువాత ఆమె పాకిస్థాన్ పౌరసత్వం పొందినట్లు పేర్కొన్నారు. కొన్ని సంవత్సరాల అనంతరం భర్తతో విడాకులు తీసుకుని ఇద్దరు పిల్లలతో పాకిస్థాన్ వీసాపై ఆమె భారతదేశానికి వచ్చింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిని వివాహం చేసుకుని, తాను భారతీయురాలినని చెప్పుకుంటూ ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సంపాదించింది. రాంపూర్ జిల్లాలోని ఓ గ్రామంలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న ఫర్జానాపై విద్యా శాఖ అధికారులు అంతర్గత విచారణ చేపట్టగా ఆమె పాకిస్థాన్ జాతీయురాలని తేలింది.



# దమ్ముంటే రేవంత్‌ను నిలదీయండి: కేటీఆర్

- రాహుల్‌పై వ్యాఖ్య రేవంత్‌దే, నేను రిపీట్ చేశాను
- సోనియాపై దూషణలు చేసిన చరిత్రను కాంగ్రెస్ మరిచిందా?
- గాంధీ కుటుంబాన్ని తిట్టిన రేవంత్‌ను ఎందుకు కాపాడుతున్నారు
- చేతకాని కాంగ్రెస్ నేతలు నాపై నిందలు వేస్తున్నారు
- జలవనరులపై అవగాహన లేని సీఎం తెలంగాణను నాశనం చేస్తున్నాడు
- పాలమూరు రైతుల పొట్టకొడుతూ పాతబాస్‌కు సేవ
- అవకాశవాదులు, అమ్ముడుపోయిన ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ రాజకీయాలు
- దూషణలు, కూల్చివేతలే కాంగ్రెస్ పాలన గుర్తింపు

హైదరాబాద్: రాష్ట్ర రాజకీయాల్లో మాటల యుద్ధం మరోసారి తీవ్రస్థాయికి చేరింది. గాంధీ కుటుంబంపై తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి తనపై దాడి చేస్తున్న కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటుగా స్పందించారు. "రాహుల్‌గాంధీని పప్పు కాదూ 'ముద్దపప్పు' అన్నది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే. అదే మాటను నేను రిపీట్ చేశాను. ఇందులో నా తప్పేముంది?" అంటూ ఆయన ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలపై నాపై దుమ్మెత్తిపోస్తున్న కాంగ్రెస్ నేతలకు నిజాలు మాట్లాడే ధైర్యం లేదని కేటీఆర్ విమర్శించారు. సోనియాగాంధీని ఉద్దేశించి గతంలో రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "సోనియాగాంధీని 'వెయ్యి మందిని బలి తీసుకున్న బలిదేవతా తెలంగాణ పిల్లలను చంపింది' అని రేవంత్ అన్నది నిజం కాదా? గాంధీ కుటుంబంపై రేవంత్ చేసిన దూషణలను కాంగ్రెస్ నేతలు పూర్తిగా మరిచిపోయారా?" అని

(మిగతా 2వ పేజీలో)

# 'ఉపాధి'ని తాకితే తట్టుకోం: సీఎం రేవంత్

- ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీయాలనే కేంద్ర కుట్రలను ఎండగడతాం
- దేశంలోని పేదల ఆత్మగౌరవంపై దాడిగా కొత్త చట్టాలు
- గ్రామగ్రామాన పోరాటానికి కాంగ్రెస్ సిద్ధం
- ఎస్ఐఆర్ పేరుతో ఓటు హక్కుల తొలగింపుపై తీవ్ర ఆరోపణలు
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండానే లక్ష్యం
- రాహుల్‌గాంధీ నాయకత్వమే దేశానికి అవసరం



హైదరాబాద్: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే ఏ ప్రయత్నాన్నైనా తాము సహించబోమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న సీఎం, కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ జనాభాలో మెజారిటీ ప్రజలు ఉపాధి హామీ పథకంపైనే ఆధారపడి జీవిస్తున్నారని, అలాంటి పథకాన్ని నీరుగార్చడం పేదలపై ప్రత్యక్ష దాడితో సమానమని వ్యాఖ్యానించారు. దేశంలో సుమారు 140 కోట్ల జనాభాలో

(మిగతా 2వ పేజీలో)

## ఈడీ సోదాలు జరుగుతుండగా ఐప్యాక్ వ్యవస్థాపకుడి ఇంటికి మమత



- ఐ-ప్యాక్ కార్యాలయాలపై ఈడీ దాడులు
- ఇది కేంద్ర హోంమంత్రి అమిత్ షా కుట్రేనన్న మమత
- సోదాలు జరుగుతున్న ప్రాంతానికి స్వయంగా వెళ్లిన దీదీ
- పార్టీ పత్రాలను ఈడీ తీసుకెళ్లకుండా అడ్డుకున్నానని వెల్లడి
- మమత తీరుపై విపక్ష నేత సువేందు అధికారి తీవ్ర విమర్శలు



## డీజీపీ నియామకంపై నేడు హైకోర్టు ఉత్తర్వులు

మా ప్రతిపాదనలను యూపీఎస్సీ తిప్పిపంపింది: రాష్ట్రం

అటార్నీ జనరల్ సలహా మేరకే వ్యవహరించాం:యూపీఎస్సీ

## చెట్టును ఢీకొన్న కారు.. నలుగురు విద్యార్థుల దుర్మరణం



- పుట్టినరోజు వేడుక విషాదంగా మారిన వేళ
- మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణం
- కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మృతి
- ఓ విద్యార్థినికి తీవ్ర గాయాలు.. పరిస్థితి విషమం
- మీర్జాగూడ గేటు వద్ద తెల్లవారుజామున ప్రమాదం
- కుటుంబాల్లో తీరని శోకం



## చైనా మాంజా అమ్మినా, కొన్నా, ఎగరేసినా కేసులే

- నిషేధిత మాంజాపై జీరో టాలరెన్స్
- ప్రాణాలకు ముప్పుగా మారిన దారం
- పీడీ యాక్ట్ ప్రయోగంపైనా పరిశీలన
- ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ రవాణా
- రూ.1.2 కోట్ల విలువైన మాంజా స్వాధీనం

# విద్యుత్ చార్జీలు పెంచొద్దు.. ప్రజలపై భారం వేయొద్దు

- టారిఫ్ పెంపును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం
- డిస్కంల ఆర్థిక లోటుకు ప్రభుత్వమే పరిష్కారం
- ఏఆర్ఆర్‌లలో చార్జీల భారం లేకుండా ప్రతిపాదనలు
- ఉత్తరఉదక్షణ డిస్కంలకు రూ.22,104 కోట్ల లోటు
- ప్రజాభిప్రాయ సేకరణకు ఈఆర్సీ నోటిఫికేషన్
- టారిఫ్ ఆర్డర్ మార్చిలో విడుదల



హైదరాబాద్: ప్రజలపై అదనపు భారం మోపేలా విద్యుత్ చార్జీలు పెంచే ప్రతిపాదనలను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. విద్యుత్ పంపిణీ సంస్థల ఆర్థిక లోటు సమస్యను ప్రభుత్వం తన స్థాయిలో పరిష్కరిస్తుందని, ప్రజలపై చార్జీల రూపంలో భారాన్ని మోపాల్సిన అవసరం లేదని డిస్కంలకు

(మిగతా 2వ పేజీలో)



# మేడారం జాతరకు రండి

ఎర్రవల్లి వెళ్లి కేసీఆర్‌ను ఆహ్వానించిన మంత్రులు సీతక్క, కొండా సురేఖ

వారిని ఆత్మీయంగా పలకరించి, సత్కరించిన మాజీ సీఎం దంపతులు

హైదరాబాద్, మర్కుక్, జనవరి 8 : మేడారం మహా జాతరకు రావాలని కోరుతూ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, సీతక్క ఆహ్వానించారు. గురువారం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రానికివెళ్లిన మంత్రులు.. రాష్ట్రప్రభుత్వం తరఫున కేసీఆర్‌కు మేడారం జాతర ఆహ్వాన పత్రికను,

(మిగతా 2వ పేజీలో)

# ‘ఉపాధి’ని తాకితే తట్టుకోం: సీఎం రేవంత్

80 శాతం మందికి ఉపాధి హామీ పథకం భరోసాగా నిలిచిందని సీఎం గుర్తుచేశారు. ఈ పథకం పేదలకు పని మాత్రమే కాదు, ఆత్మగౌరవాన్ని కూడా ఇచ్చిందని అన్నారు. దీని రూపకల్పన నుంచి అమలు వరకు తెలుగు రాష్ట్రాలే కీలక పాత్ర పోషించాయని చెప్పారు. అలాంటి చారిత్రక పథకాన్ని కూల్చేందుకు కేంద్ర ప్రభుత్వం పలు మార్గాల్లో ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను తీసుకొచ్చినప్పుడు వాటిపై దేశవ్యాప్తంగా పోరాటానికి నాయకత్వం వహించినది రాహుల్‌గాంధీనేనని రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఆ ఉద్యమాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం రైతులకు క్షమాపణ చెప్పి చట్టాలను వెనక్కి తీసుకుందని చెప్పారు. అదే తరహాలో ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా పునరుద్ధరించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రధాని మోదీ దేశానికి క్షమాపణ చెప్పాల్సిన పరిస్థితి తీసుకొస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 20 నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాలకు వ్యతిరేకంగా తీర్మానాలు చేయాలని సీఎం పిలుపునిచ్చారు. అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలని, పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా మంత్రులు ఉద్యమాన్ని ముందుండి నడిపించాలని సూచించారు. ప్రతి మండలానికి ఒక ఇన్‌చార్జ్‌ను నియమిస్తామని, తాను కూడా ఒక మండల బాధ్యత తీసుకుంటానని ప్రకటించారు. ఫిబ్రవరి 3 నుంచి రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ములుగు సభకు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలను ఆహ్వానించనున్నట్టు వెల్లడించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల మొదటి రోజున రాష్ట్ర ఎంపీలు నిరసన వ్యక్తం చేయాలని సూచించారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించే ఎస్‌ఐఆర్ (సర్) ప్రక్రియ వెనుక భారీ కుట్ర ఉందని సీఎం ఆరోపించారు. ఇల్లు, ఆస్తి లేని పేదలకు ఓటే గుర్తింపని, ఆ గుర్తింపును తొలగించేందుకే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ ప్రక్రియను తీసుకొచ్చిందని విమర్శించారు. ఓటు హక్కు తొలగిస్తే ఆధార్, రేషన్‌కార్డు, సంక్షమ పథకాలన్నీ కోల్పోయే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. చివరికి దేశంలో ఉండే హక్కునే ప్రశ్నార్థకం చేసే ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఎస్‌ఐఆర్ పేరుతో కోట్లాది మంది పేదలను పౌరులే కాదని ముద్ర వేసి, వారిని తిరిగి వెట్టి చాకిరి చేసే పరిస్థితికి నెట్టే కుట్ర జరుగుతోందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు.



ఈ కుట్రలను గ్రామగ్రామాన ఎండగడతామని స్పష్టం చేశారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేయాలని సీఎం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గల్లీ గల్లీ కాదు, ప్రతి ఇంటికీ వెళ్లి ప్రచారం చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ వల్లే తాను ముఖ్యమంత్రి అయ్యానని, తెలంగాణ ప్రజలు ఎప్పుడూ కాంగ్రెస్‌కు అండగా నిలిచారని అన్నారు. దేశం సంక్షభంలో ఉందని, ఈ పరిస్థితుల్లో రాహుల్‌గాంధీ ప్రధాని కావాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వీబీజీఉరామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రకటించారు. ప్రతి గ్రామంలో సభలు నిర్వహించి ప్రజలను చైతన్యపరుస్తామని తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం దేశంలో తీసుకొచ్చిన సామాజిక మార్పులను గుర్తుచేశారు. కాంగ్రెస్ తీసుకొచ్చిన ప్రజాపక్ష చట్టాలను రద్దు చేయడమే బీజేపీ లక్ష్యమని వారు విమర్శించారు.

# చెట్టును ఢీకొన్న కారు.. నలుగురు విద్యార్థుల దుర్మరణం



శంకర్‌పల్లి, జనవరి 8 : పుట్టినరోజు వేడుకను ఆనందంగా జరుపుకొని ఇళ్లకు వెళ్తున్న ఐదుగురు విద్యార్థుల ప్రయాణం ఘోర విషాదంగా మారింది. అతివేగంతో ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో నలుగురు విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో విద్యార్థినికి తీవ్ర గాయాలయ్యాయి. ఆమె పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మీర్జాగూడ గేటు వద్ద గురువారం తెల్లవారుజామున ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. పోలీసులు, బాధిత కుటుంబసభ్యుల వివరాల ప్రకారం.. శంకర్‌పల్లి మండలం దొంతాన్‌పల్లిలోని ఇక్ఫాయి కాలేజీలో బీబీఏ థర్డ్ ఇయర్ చదువుతున్న కూరగాయల సుమిత్ (20), నిఖిల్ (20), బీబీఏ సెకండ్ ఇయర్ విద్యార్థి దేవల సూర్యతేజ (20), బీబీఏ ఫైనల్ ఇయర్ చదువుతున్న సుంకరి నక్షత్ర, గండిపేటలోని ఎమ్‌జీఐటీ కాలేజీలో బీటెక్ సెకండ్ ఇయర్ చదువుతున్న బల్మూరి రోహిత్ (18) స్నేహితులు. బుధవారం సుమిత్ పుట్టినరోజు కావడంతో సాయంత్రం నార్సింగిలో అందరూ కలిసి వేడుకలు జరుపుకున్నారు. కాసేపు సరదాగా గడిపిన అనంతరం రాత్రి నార్సింగిలోని ఓ హోటల్‌లో భోజనాలు చేశారు. తర్వాత ఎవరి ఇళ్లకు వారు వెళ్లే క్రమంలో సాయి ఆకాశ్‌ను మోకిలలోని అతడి ఇంటి వద్ద దింపారు. అనంతరం మిగిలిన ఐదుగురు అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో కారులో నార్సింగి వైపు బయలుదేరారు. కారు నడుపుతున్న సుమిత్ డ్రైవింగ్ సీట్లో ఉండగా, అతడి పక్కన నిఖిల్ కూర్చున్నాడు. సూర్యతేజ, రోహిత్, నక్షత్ర వెనుక సీట్లో ప్రయాణిస్తున్నారు. మీర్జాగూడ గేటు వద్దకు చేరుకున్న సమయంలో కారు అతివేగంతో ప్రయాణిస్తూ అదుపుతప్పినట్లు పోలీసులు తెలిపారు. గేటు వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్‌ను తప్పించే ప్రయత్నంలో వాహనం రోడ్డుపక్కనున్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న దెబ్బకు కారు పూర్తిగా నుజ్జునుజ్జయి రేకుల డబ్బా ముద్దలా మారిపోయింది. ప్రమాద తీవ్రతకు కారులో ఉన్నవారు బయటపడలేకపోయారు. ఈ ప్రమాదంలో సుమిత్, నిఖిల్, సూర్యతేజ, రోహిత్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందారు. నక్షత్రకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కారులో ఇరుక్కుపోయిన మృతదేహాలను బయటకు తీశారు. అనంతరం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించారు. తీవ్రంగా గాయపడిన నక్షత్రను చికిత్స నిమిత్తం నగరంలోని కేర్ ఆస్పత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పోలీసులు వెల్లడించారు. ఒక్కసారిగా జరిగిన ఈ దుర్ఘటనతో మృతుల కుటుంబాల్లో తీరని విషాదం నెలకొంది. పుట్టినరోజు ఆనందం క్షణాల్లోనే ప్రాణాంతక ప్రమాదంగా మారడంతో శంకర్‌పల్లి ప్రాంతం మొత్తం శోకసంద్రంగా మారింది.

# ఈడీ సోదాలు జరుగుతుండగా ఐప్యాక్ వ్యవస్థాపకుడి ఇంటికి మమత... బెంగాల్‌లో పొలిటికల్ హీట్

**ఐ-ప్యాక్ కార్యాలయాలపై ఈడీ దాడులు**

**ఇది కేంద్ర హోంమంత్రి అమిత్ షా కుట్రేనన్న మమత**

**సోదాలు జరుగుతున్న ప్రాంతానికి స్వయంగా వెళ్లిన దీదీ**

**పార్టీ పత్రాలను ఈడీ తీసుకెళ్లకుండా అడ్డుకున్నానని వెల్లడి**

**మమత తీరుపై విపక్ష నేత సువేందు అధికారి తీవ్ర విమర్శలు**

పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ వేడి మరోసారి భగ్గుమంది. ప్రముఖ ఎన్నికల వ్యూహరచన సంస్థ ఇండియా పొలిటికల్ యాక్షన్ కమిటీ (ఐ–ప్యాక్) కార్యాలయాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడులు నిర్వహించడం తీవ్ర కలకలం రేపింది. ఈ పరిణామంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా పన్నిన కుట్రేనని, దేశ చరిత్రలోనే ఇంతటి దుర్మార్గపు, నీచమైన హోంమంత్రిని చూడలేదని ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం ఉదయం నుంచి కోల్‌కతాలోని సాల్ట్ లేక్‌లో ఉన్న ఐ–ప్యాక్ ప్రధాన కార్యాలయంతో పాటు, సంస్థ సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ జైన్ నివాసంలోనూ ఈడీ అధికారులు ఏకకాలంలో సోదాలు ప్రారంభించారు. కేంద్ర సాయుధ బలగాల (సీఏపీఎఫ్) పటిష్ట భద్రత నడుమ ఈ దాడులు జరిగాయి. విషయం తెలుసుకున్న వెంటనే మమతా బెనర్జీ, కోల్‌కతా పోలీస్ కమిషనర్ మనోజ్ కుమార్ వర్మతో కలిసి నేరుగా ప్రతీక్ జైన్ నివాసానికి చేరుకున్నారు. ఇంట్లోకి వెళ్లి ఈడీ అధికారులతో మాట్లాడి, కొద్దిసేపటి తర్వాత బయటకు వచ్చిన ఆమె, మీడియాతో మాట్లాడుతూ కేంద్రంపై నిప్పులు చెరిగారు. “నా పార్టీ తృణమూల్ కాంగ్రెస్‌కు సంబంధించిన పత్రాలను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించారు. నేను వాటిని తిరిగి తీసుకువచ్చాను. ఈ పనికిమాలిన కేంద్ర హోంమంత్రి దేశాన్ని రక్షంచలేరు, కానీ ఈడీ ద్వారా నా పార్టీ పత్రాలను లాక్కోవాలని చూస్తున్నారు. నేను ప్రతీక్‌కు ఫోన్ చేశాను. అతని ఫోన్, హార్డ్ డిస్క్‌లను స్వాధీనం చేసుకోవాలని అధికారులు చూశారు”అని మమత ఆరోపించారు. అనంతరం సాల్ట్ లేక్‌లోని ఐ–ప్యాక్ కార్యాలయానికి కూడా వెళతానని ఆమె తెలిపారు.



2021 అసెంబ్లీ ఎన్నికలకు ముందు, అంటే 2020 నుంచి ఐ–ప్యాక్ సంస్థ తృణమూల్ కాంగ్రెస్‌కు ఎన్నికల వ్యూహకర్తగా పనిచేస్తున్న విషయం తెలిసిందే. మమత చర్యలపై పశ్చిమ బెంగాల్ శాసనసభలో ప్రతిపక్ష నేత సువేందు అధికారి తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగబద్ధమైన సంస్థ విధుల్లో మమతా బెనర్జీ నేరుగా జోక్యం చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. “గతంలో కోల్‌కతా మాజీ పోలీస్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఇంటికి సీబీఐ అధికారులు వెళ్లినప్పుడు కూడా ఆమె ఇదే విధంగా అడ్డుకున్నారు. సీబీఐకి వ్యతిరేకంగా నగరంలో ధర్నాకు దిగారు. ఇప్పుడు కూడా అదే పునరావృతం చేస్తున్నారు. ముఖ్యమంత్రిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఒక ప్రైవేట్ కార్పొరేట్ సంస్థ కార్యాలయంపై ఈడీ దాడి చేస్తే ఆమెకెందుకు అంత ఆందోళన?” అని సువేందు అధికారి ప్రశ్నించారు. ఈ ఘటనతో బెంగాల్‌లో అధికార, విపక్షల మధ్య మాటల యుద్ధం మరింత ముదిరింది.

# మేడారం జాతరకు రండి



ఆలయ ప్రసాదాన్ని, నూతన వస్త్రాలను అందజేశారు. శాలువా కప్పి కేసీఆర్‌ను సత్కరించారు. తన నివాసానికి వచ్చిన మహిళా మంత్రులను ‘బాగున్నారా.. అమ్మా..’ అంటూ కేసీఆర్ ఆత్మీయంగా పలకరించారు. తన సతీమణి శోభతో కలిసి వారికి పసుపు, కుంకుమ, చీరలు పెట్టి సత్కరించారు. జాతరకు హాజరవుతానని చెప్పారు. మేడారం ఆలయ నిర్మాణ పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయంటూ మంత్రులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాల సమయంలో అన్ని పార్టీల నేతలను స్వయంగా కలిసి మేడారం జాతరకు ఆహ్వానించామని.. అక్కడ కేసీఆర్‌ను కలిసే అవకాశం ం ా క్ ఎ ో వ డ్ ం త ో , ఫామ్‌హౌ?అబశ్రీశ్రీసకు వచ్చి ఆహ్వానించామని తెలిపారు. తమ ఆహ్వానంపై సానుకూలంగా స్పందించి, జాతరకు వస్తానని కేసీఆర్ చెప్పడం ఆనందంగా ఉందన్నారు. పేద కుటుంబాలకు చెందిన ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులకు కేసీఆర్ ఆర్థికసాయం అందించారు. ప్రమాదంలో మరణించిన ఎర్రవల్లి రైతు సత్తయ్య కుమారుడు నవీన్, అదే గ్రామానికి చెందిన పెద్దోళ్ల సాయిలు కుమారుడు అజయ్ ఇద్దరూ బీటెక్ చదివేందుకు నాలుగేళ్లపాటు కళాశాల ఫీజు చెల్లించనున్నట్టు.. పుస్తకాలు, కంప్యూటర్ కొనుగోలు కోసం కొంత తక్షణ ఆర్థిక సాయం అందజేసినట్టు కేసీఆర్ కార్యాలయం వెల్లడించింది.

## దమ్ముంటే రేవంత్‌ను నిలదీయండి: కేటీఆర్

నిలదీశారు. ఆ వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని ప్రశ్నించే ధైర్యం లేని కాంగ్రెస్ నాయకులు తనపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డిని తప్పుపట్టే ధైర్యం లేని కాంగ్రెస్ నేతలను కేటీఆర్ “దద్దమ్మలు” అంటూ తీవ్ర పదజాలంతో విమర్శించారు. “దమ్ముంటే రేవంత్‌ను నిలదీయండి. తప్పు చేసినప్పుడు బుద్ధి చెప్పకుండా ఎందుకు కాపాడుతున్నారు? గాంధీ కుటుంబాన్ని తిట్టిన వ్యక్తికి అండగా నిలబడి, నాపై నోరు పారేసుకోవడం సిగ్గుచేటు” అని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలన తీరుపై కూడా కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎగవేతలు, కూల్చివేతలు, పేల్చివేతలే కాంగ్రెస్ పాలనకు గుర్తింపుగా మారాయని విమర్శించారు. రాష్ట్రంలోని జలవనరులపై కనీస అవగాహన కూడా లేని అజ్ఞాని ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రయోజనాలను పక్కనబెట్టి, పాతబాస్‌లను సంతృప్తిపర్చేందుకు పాలమూరు రైతుల పొట్ట కొడుతున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అవకాశవాద రాజకీయాలతో కాంగ్రెస్‌లో చేరిన జూపల్లి కృష్ణారావుపై కూడా కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సిద్ధాంతాలు లేని రాజకీయాలు కాంగ్రెస్ లక్షణమని, పదవుల కోసం పార్టీలు మారడమే అక్కడి నేతల పని అయిందని వ్యాఖ్యానించారు. అలాగే శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ కాంగ్రెస్ చేతికి అమ్ముడుపోయారని ఆరోపిస్తూ, ప్రజల తీర్పును మోసం చేసినవారికి భవిష్యత్తులో రాజకీయ స్థానం ఉండదని హెచ్చరించారు. గాంధీ కుటుంబం పేరుతో రాజకీయాలు చేస్తూనే, అదే కుటుంబాన్ని గతంలో దూషించిన వ్యక్తిని ఇప్పుడు దేవుడిలా కాపాడుకోవడం కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని కేటీఆర్ అన్నారు. నిజాలను ప్రశ్నిస్తే నోరు మూయించేందుకు ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి ముప్పని వ్యాఖ్యానించారు. తనపై వ్యక్తిగత దాడులు చేయడం మానేసి, గాంధీ కుటుంబాన్ని అవమానించిన రేవంత్‌రెడ్డిని ముందుగా ప్రశ్నించాలని కాంగ్రెస్ నేతలకు సవాల్ విసిరారు.

## డీజీపీ నియామకంపై నేడు హైకోర్టు ఉత్తర్వులు

**మా ప్రతిపాదనలను యూపీఎస్సీ తిప్పిపంపింది: రాష్ట్రం**

**అటార్నీ జనరల్ సలహా మేరకే వ్యవహరించాం:యూపీఎస్సీ**

హైదరాబాద్, జనవరి 8 : డీజీపీ శివధర్‌రెడ్డి నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై శుక్రవారం ఉత్తర్వులు వెలువరించనున్నట్లు హైకోర్టు పేర్కొంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా డీజీపీ నియామకం జరిగిందని పేర్కొంటూ టీ ధన్‌గోపాలరావు అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం జస్టిస్ పుల్ల కార్తీక్ ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. ఇటీవల హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం డీజీపీ నియామకం కోసం సీనియర్ ఐపీఎ?అబశ్రీశ్రీసల జాబితాను యూపీఎస్సీకి అందజేసిందని పేర్కొన్నారు. అయితే ఆలస్యం అయిందనే కారణం చూపుతూ దానిని తిప్పి పంపిందని, ఈ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు పాటించలేదని పేర్కొన్నారు. యూపీఎస్సీ తరఫు న్యాయవాది అజయ్‌కుమార్ వాదిస్తూ.. బాగా ఆలస్యంగా డీజీపీ నియామకం కోసం జాబితా పంపారని తెలిపారు. దీనిపై అటార్నీ జనరల్ నుంచి న్యాయసలహా తీసుకున్న తరువాత జాబితాను యూపీఎస్సీ తిప్పి పంపినట్టు తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులు జారీచేస్తామని పేర్కొంటూ విచారణను వాయిదా వేసింది.

## విద్యుత్ చార్జీలు పెంచొద్దు.. ప్రజలపై భారం వేయొద్దు

ఆయన స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఈ మేరకు డిస్కంలు తమ వార్షిక ఆదాయఉఅవసర నివేదికలు (ఏఆర్‌ఆర్) సవరించి, విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్‌సీ)కి ప్రతిపాదనలు సమర్పించాయి. ఉత్తర, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు 2026ఉ27 ఆర్థిక సంవత్సరానికి కలిపి రూ.22,104 కోట్ల ఆర్థిక లోటు ఉంటుందని తమ ఏఆర్‌ఆర్‌లలో పేర్కొన్నాయి. ఇందులో దక్షిణ డిస్కం రూ.9,583 కోట్లు, ఉత్తర డిస్కం రూ.12,521 కోట్ల లోటులో ఉన్నట్లు వెల్లడించాయి. వాస్తవానికి ఈ నివేదికలను గత ఏడాది డిసెంబరులోనే ఈఆర్‌సీ ముందుకు తెచ్చినప్పటికీ, పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వాటిని ప్రజల ముందుకు వెల్లడించలేదు. ఆ తొలిదశ నివేదికల్లో ఫిక్స్‌డ్ చార్జీల పెంపు, పరోక్ష విధానంలో టారిఫ్ పెంపు వంటి ప్రతిపాదనలు ఉండటాన్ని ప్రభుత్వం గమనించింది. దీనిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వయంగా జోక్యం చేసుకొని, విద్యుత్ చార్జీల పెంపును ప్రభుత్వం అంగీకరించదని డిస్కంలకు స్పష్టం చేశారు. ప్రజలపై భారంగా మారే ఏ నిర్ణయాన్నీ అనుమతించబోమని చెప్పడంతో, డిస్కంలు తమ ఏఆర్‌ఆర్‌లను సవరించి, ఆర్థిక లోటును ప్రభుత్వం నుంచి భర్తీ చేసుకునే విధంగా కొత్త ప్రతిపాదనలను రూపొందించాయి. ప్రజాభిప్రాయ సేకరణకు ఈఆర్‌సీ నోటిఫికేషన్ జారీ చేయడంతో తాజాగా సవరించిన ఏఆర్‌ఆర్‌లను డిస్కంలు బహిర్గతం చేశాయి. ఈ నెల 31వ తేదీ వరకు డిస్కంల నివేదికలపై అభ్యంతరాలు, సూచనలు, సలహాలను ప్రజల నుంచి స్వీకరించనున్నారు. అనంతరం మార్చి 5న హనుమకొండలో, మార్చి 7న హైదరాబాద్‌లోని ఈఆర్‌సీ కార్యాలయంలో బహిరంగ విచారణ నిర్వహించనున్నారు. ఆ విచారణల అనంతరం టారిఫ్ ఆర్డర్‌ను ప్రకటించనున్నారు. ఇదిలా ఉండగా, కేంద్ర బడ్జెట్ ముందు జరిగే కీలక సమావేశాల నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ నెల 10న ఢిల్లీకి వెళ్లనున్నారు. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో రాష్ట్రాల అవసరాలు, కొత్త ప్రాజెక్టులు, విధానపరమైన మార్పులు, కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై చర్చించనున్నారు. డిప్యూటీ సీఎంతో పాటు ఆర్థిక శాఖ అధికారులు కూడా ఈ భేటీలో పాల్గొననున్నారు. అదే సమయంలో రాష్ట్ర బడ్జెట్ సన్నాహకాలు కూడా వేగం పుంజుకోనున్నాయి. సంక్రాంతి అనంతరం అన్ని శాఖల అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా వరుస సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రజలపై భారం లేకుండా సంక్షమం, అభివృద్ధికి నిధులు కేటాయించే దిశగా బడ్జెట్‌ను రూపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు వర్గాలు వెల్లడిస్తున్నాయి.

## చైనా మాంజా
## అమ్మినా, కొన్నా, ఎగరేసినా కేసులే

**నిషేధిత మాంజాపై జీరో టాలరెన్స్**

**ప్రాణాలకు ముప్పుగా మారిన దారం**

**పీడీ యాక్ట్ ప్రయోగంపైనా పరిశీలన**

**ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ రవాణా**

**రూ.1.2 కోట్ల విలువైన మాంజా స్వాధీనం**

హైదరాబాద్: చైనా మాంజాపై హైదరాబాద్ పోలీసులు కఠిన నిర్ణయం తీసుకున్నారు. నిషేధం ఉన్నప్పటికీ అక్రమంగా విక్రయాలు, వినియోగం కొనసాగుతుండటంతో ఇకపై ఎలాంటి సడలింపులు ఉండవని స్పష్టం చేశారు. ఆ దారాన్ని అమ్మినా, కొనుగోలు చేసినా, అదే మాంజాతో పతంగులు ఎగరేసినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇటీవల నగరంలో భారీగా నిషేధిత చైనా మాంజా పట్టుబడటంతో పోలీసులు తమ వైఖరిని మరింత కఠినతరం చేశారు. ఈ అంశంపై కమిషనర్ సీపీ సజ్జనార్ మాట్లాడుతూ చైనా మాంజాపై నిషేధం విధించి ఇప్పటికే పదేళ్లు గడిచిందని గుర్తు చేశారు. పరిశ్రమల అవసరాల కోసం తయారయ్యే ఈ దారాన్ని పతంగుల మాంజాగా వాడటం వల్ల తీవ్ర ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. గత కొన్ని ఏళ్లుగా చైనా మాంజా కారణంగా అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, ప్రాణ నష్టం కూడా జరిగిందని తెలిపారు. ఇకపై నగర పరిధిలో చైనా మాంజా విషయంలో పూర్తిస్థాయి కట్టడి ఉంటుందని స్పష్టం చేశారు.



# వాయిస్ టుడే నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

## బీసీ జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, మున్నూరుకాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ డా.దేవయ్య పటేల్

## వాయిస్ టుడే ఎండి కొత్త లక్ష్మణ్ పటేల్



హైదరాబాద్, జనవరి 8 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో ప్రధానంగా నగర బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, మున్నూరుకాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ డా.దేవయ్య పటేల్, ఆర్ అరుణ్, వాయిస్ టుడే ఎండి కొత్త లక్ష్మణ్ పటేల్ లు కలిసి వాయిస్ టుడే న్యూస్, దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు.ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో వాయిస్ టుడే మీడియా పోషిస్తున్న పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యంలో మీడియా కీలక భూమిక పోషిస్తుందని, ముఖ్యంగా పేదలు, బలహీన వర్గాల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే మీడియా సంస్థలకు ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. వాయిస్ టుడే సంస్థ ప్రజల గొంతుకగా నిలవాలని ఆకాంక్షంచారు. వాయిస్ టుడే సంస్థ భవిష్యత్తులో మరింత బలంగా ఎదిగి, ప్రజాసేవా దృక్పథంతో జర్నలిజాన్ని కొనసాగించాలని వారు ఆకాంక్షంచారు.ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర నాయకులు, సీనియర్ పాత్రికేయులు శ్రీనివాస్, దాదె వెంకట్ పాల్గొన్నారు.



## కావాడిగుడ ఇంగ్లీష్ యూనియన్ హై స్కూల్‌లో సంక్రాంతి

సంక్రాంతి పండుగలో భాగంగా మన పిల్లలు గాలి పటాలను ఎగురవేస్తూ ఆనందిస్తారు. దీనిలో ప్రధానమైనది దారం వినియోగం అంతకు ముందు పిల్లలు సహజసిద్ధంగా తయారు చేసే మాంజా ను వినియోగించేవారు, కాని క్రమేణా తమ మాంజా తెగి పోకూడదనే అత్యుత్సాహంతో చైనా వారి సింథటిక్ దారం మాంజావైపు ఆకర్షితులవుతున్నారు, ఏటికేటికి సింథటిక్ వినియోగం చాలా విచ్చలవిడిగా పెరిగిపోయింది, దీని తయారిలో ప్లాస్టిక్, గాజులు ఇతర సింథటిక్ పదార్థాల మిశ్రమం పూతగా వుంటుంది కావున ఇది భూమిలో కరగదు. ఈ మాంజా చెట్ల మీద చిక్కుకుని కొన్ని ఏళ్ళ పాటు అలాగే వుండి పక్షలను బలితీసుకుంటుంది. దీనివాడకంతో పక్షలకు జంతువులకు, మనుషుల ప్రాణాలకు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు ఏర్పడుతున్న ముప్పు నివారించే నేపథ్యంలో దాని వినియోగంపై విధించిన నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తుంది మన రాష్ట్ర ప్రభుత్వం. పండుగ వాతావరణం అందరి ఇంట ఆనందాలు వెల్లివిరియాలి, కాని ఇలాంటి చర్యల వల్ల కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంటుంది.అన్ని పులిగారి గోవర్ధన్ రెడ్డి తెలిపారు.



## 280వ డివిజన్ యూత్ అధ్యక్షులు రాణిగాని వేణు గౌడ్ దంపతుల కుమారుడి తోట్టేలా కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన్న కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జనవరి 8(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 280వ డివిజన్ యూత్ అధ్యక్షులు రాణిగాని వేణు గౌడ్ దంపతుల కుమారుడి తోట్టేలా కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బి. ఆర్. ఎస్ పార్టీ కార్పొరేటర్ జగన్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు గణేష్, వెంకటేశ్వరా స్వామి ఆలయ చైర్మన్ నరేందర్ రెడ్డి,రషీద్ భాయ్,సిద్దనోల సంజీవరెడ్డి, ఆలేటి శ్రీనివాస్,రవి,బుచ్చి రెడ్డి,గురువా రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్‌బెస్టాస్ హిల్స్ కాలనీలో డివిజన్ 121 / కొత్త డివిజన్ 248 దోమల నివారణకు తక్షణమే ఫాగింగ్ చేయాలని విజ్ఞప్తి



కూకట్‌పల్లి, జనవరి 8(వాయిస్ టుడే) : జోనల్ కమిషనర్‌కి కూకట్‌పల్లి జోన్ పరిధిలోని, డివిజన్ నెం. 121 (కొత్త డివిజన్ నెం. 248) లో ఉన్న ఆస్‌బెస్టాస్ హిల్స్ కాలనీ నివాసితులుగా, మేము ఎదుర్కొంటున్న తీవ్రమైన దోమల సమస్యను మీ దృష్టికి తీసుకురావడానికి ఈ లేఖ రాస్తున్నాము.మా కాలనీలో దోమల బెడద విపరీతంగా పెరిగిపోయింది. దీని కారణంగా కాలనీ వాసులు, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వెక్టార్-జనిత వ్యాధుల వచ్చే ప్రమాదంలో ఉన్నారు. మున్సిపల్ విభాగం నుండి దోమల నివారణకు అవసరమైన ఫాగింగ్ మరియు లార్వా నియంత్రణ చర్యలు మా కాలనీలో కొంతకాలంగా చేపట్టబడలేదని తెలియజేయడానికి చింతిస్తున్నాము.దయచేసి మీరు ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని మా వంతుగా విజ్ఞప్తి చేస్తున్నాము. సంబంధిత పబ్లిక్ హెల్త్ విభాగానికి వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఆలస్యం చేయకుండా ఆస్‌బెస్టాస్ హిల్స్ కాలనీలో ఫాగింగ్ బృందాలను పంపి, సమగ్ర దోమల నియంత్రణ కార్యకలాపాలను చేపట్టవలసిందిగా కోరుతున్నాము. మీరు ఈ ప్రజా ఆరోగ్య సమస్యను అత్యవసరంగా పరిగణించి తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ మాజీ అధ్యక్షులు పి హనుమంతరావు, రవి నర్సింగరావు రమేష బాల్రాజ్ శ్రీకాంత్ లక్ష్మణ్ శ్రీరామ్ చంద్రయ్య గోపాల్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిబలి సంఘం అధ్యక్షుడు కుటుంబ సభ్యులను పరామర్శించిన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ జనవరి 8(వాయిస్ టుడే): ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ సూర్యనారాయణ చిత్రపటానికి పూలమానువేసి వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

అనంతరం రంగారెడ్డి నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవేందర్ మోకాలి ఆపరేషన్ చేయించుకున్న సందర్భంగా వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మోటే శ్రీనివాస్ యాదవ్, శెట్టిబలిజ సంఘం నాయకులు భాస్కర రావు, దుర్గాప్రసాద్, నరసింహమూర్తి, చలపతిరావు, రాంబాబు, రామకృష్ణ, మరియు రంగారెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు బాలరాజ్, రమేష్ మంజూల్కర్, బండారు నారాయణ, షాకీర్, తోకల శ్రీనివాస్, జ్ఞానేశ్వర్ రెడ్డి, రాకేష్, రామగిరి, మరియు బస్తీ నాయకులు, శెట్టిపల్లి సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## మేడిపల్లిలో శ్రీ చైతన్య స్కూల్ ఫుడ్ ఫెస్టివల్

### పాల్గొన్న తుంగతుర్తి రవి



మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 08 : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ఉ9వ డివిజన్ మేడిపల్లి లోని పర్వతాపూర్ ప్రాంతంలో ఈరోజు శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ, ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడమే కాకుండా, పోషకాహారంపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. చిన్న వయస్సులోనే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కలిగితే భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించవచ్చని అన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల ఆహార పదార్థాలు, వారి ఆలోచనా విధానం ప్రశంసనీయమని పేర్కొంటూ, ఇటువంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ రమేష్, యాసారం నాగేష్, కపిల్ మరియు శ్రీ చైతన్య గ్రూప్ అఫ్ స్కూల్స్ పర్వతపూర్ బ్రాంచ్ మేనేజింగ్ డైరెక్టర్ Dr.రమేష్ బాబు, నారపల్లి బ్రాంచ్ ప్రిన్సిపాల్ వెంకటేష్ యాదవ్, అకాడమిక్ ఇంచార్జి విశాల్ మరియు స్కూల్ సిబ్బంది, విద్యార్థులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# పేదోళ్ల సొంతింటి కలను నెరవేర్చిన మహాత్ముడు కెసిఆరు

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



కుత్బుల్లాపూర్ జనవరి 8(వాయిస్ టుడే): జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధి బాచుపల్లి లోని డబుల్ బెడ్ రూమ్ ఇలా సముదాయాలలో నిర్వహించిన "బాచుపల్లి 2 బిహెచ్కె ఫ్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అండ్ మెయింటెనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషను ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... కుల, మత, వర్గ, వర్ణాలకు అతీతంగా ప్రతి ఒక్క నిరుపేద కుటుంబ సొంతింటి కలను నెరవేర్చిన మహాత్ముడు, పెద్దలు కేసీఆర్ అని అన్నారు. ప్రైవేట్ డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు ఏ మాత్రం తీసిపోకుండా అన్ని సదుపాయాలతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అందజేసి దేశంలోనే మరెక్కడా లేనివిధంగా విశాలవంతమైన డబుల్ బెడ్ రూమ్ సముదాయాలను ఇచ్చిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దక్కుతుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నెలకొని ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, రానున్న రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తామన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలోని వారంతా ఐకమత్యంగా ఉండి ఆదర్శవంతమైన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంగా బాచుపల్లిని అభివృద్ధి పరచాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేయడంతో పాటు అక్కడే నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను ప్రధాన చేశారు. బాచుపల్లి 2 బిహెచ్కె ఫ్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అండ్ మెయింటెనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ నూతన కమిటీ.... చైర్ పర్సన్ - మహమ్మద్ ఫర్జానా సలీం, ఉపాధ్యక్షులు - దమయంతి బిపిన్, ప్రధాన కార్యదర్శి ఎం . కేజియా రాజు, కోశాధికారి షేక్ అజ్మీరి అహ్మద్... ఈ కార్యక్రమంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, పెద్దిరెడ్డి సుజాత,రాఘవేంద్రరావు, రవి కిరణ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, చంద్రగిరి జ్యోతి సతీష్, బిఆర్ఎస్ నాయకులు సాంబశివరెడ్డి, బైండ్ల నగేష్,ప్రదీప్, మల్లేష్, బిక్షపతి, ముత్యాలు, జస్వంత్, యాదగిరి, బొబ్బ శ్రీనివాస్, జలగం చంద్రయ్య,విద్య సాగర్, ఎండీ.సలీం, మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, మహిళా నాయకురాలు నర్మదా, స్వర్ణకుమారి, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా నాయకుడు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు, పలు ఆహ్వానాలు

కుత్బుల్లాపూర్ జనవరి 8(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం 9 జనవరి 2026



## అయ్యప్ప ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ జనవరి 8( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ శంభీపూర్ మరియు మల్లంపేట్ లో శబరికి బయలుదేరుతున్న అయ్యప్ప స్వాముల బృందం వారి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ .. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి దీక్షలు చేసి శబరికి వెళ్లి ఇరుముడి సమర్పిస్తున్న సందర్భంగా శబరికి క్షమంగా వెళ్లి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, అయ్యప్ప స్వాములు, కుటుంబ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## మహిళల ఆరోగ్యం పరిశుభ్రతపై ఓయూ హెచ్ సీడిసిలో అవగాహన కార్యక్రమం

హైదరాబాద్ : జనవరి 08 ( వాయిస్ టూ డే) : మహిళలకు ఋతు పరిశుభ్రత, పోషకాహారం టీకాలు జీవనశైలి నిర్వహణ మానసిక ఆరోగ్యం వంటి సంరక్షణపై ఉస్మానియా యూనివర్సిటీ హ్యూమన్ క్యాపిటల్ డెవలప్మెంట్ సెంటర్లో గురువారం అవగాహన చర్చ కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ఓయూలోని మైక్రో బయాలజీ విభాగం ప్రొఫెసర్ అమీదాభి మైనార్టీ సెల్ మహాత్మ జ్యోతిబాపూలే రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్, ప్రొఫెసర్ జి విజయ చరణ్ హెచ్. సి .డి. సి డైరెక్టర్, కోఆర్డినేటర్ హెచ్. సి .డి. సి సూర్య వల్లీతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రసూతి వైద్య నిపుణులు, స్త్రీ జననేంద్రియ లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ ప్రవంతి పాల్గొని మహిళలకు ఋతుపరిశుభ్రత జీవనశైలి నిర్వహణ మానసిక ఆరోగ్యం ఊబకాయం నివారణ రెగ్యులర్ క్లీనింగ్ల ప్రాముఖ్యత సహా మహిళల ఆరోగ్యానికి సంబంధించి ముఖ్యంశాల పై అవగాహన కల్పించారు. వెల్నెస్ కార్యక్రమాల ద్వారా సమగ్ర విద్యార్థి అభివృద్ధికి హెచ్సిడిసి నిబద్ధతను ప్రొఫెసర్ విజయచరణ్ చెప్పారు మహిళా విద్యార్థులలో ఆరోగ్య అవగాహన పెంపొందించడంలో కేంద్రం చేస్తున్న కృషిని ప్రొఫెసర్ హమితాబి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ఉచిత కీలక తనిఖీలు నిర్వహించారు, అనంతరం ఇంట్రాక్టివ్ ప్రశ్న జవాబుల సెషన్ జరిగింది కార్యక్రమంలో 120 మంది పైగా విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.



## మన ఆలోచన సాధన సమితి ఎం ఏ ఎస్ శిక్షణా శిబిరం 2026

(వాయిస్ టుడే) యాదగిరిగుట్ట: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని అఖిల భారత పద్మశాలి సత్రం లో మన ఆలోచన సాధన సమితి శిక్షణ శిబిరం నిర్వహించారు. వ్యవస్థాపక అధ్యక్షులు నర్సింగరావు మాట్లాడుతూ బి.సి లు అందరూ ఏకం కావాలని తెలిపారు ప్రతీ బి.సి. లో చైతన్యం తీసుకురావాలని, బి.సి.ల రాజ్యాధికారమే లక్ష్యంగా.. మన ఆలోచన సాధన సమితి (మాస్) ఆధ్వర్యంలో కటకం.నర్సింగరావు నేతృత్వంలో రెండు రోజుల శిక్షణ శిబిరం యాదగిరిగుట్ట లో ప్రాంభించారు, ఇక ప్రతి సంవత్సరం జనవరి లో ఉంటుంది అని తెలిపారు.

ఇందులో ముఖ్య అతిధి గా బిసి సంక్షమ సంఘము జాతీయ అధ్యక్షుడు బిసి జీూజ చెర్మెన్ జాజుల.శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా బిసి నాయకులు మరియు మీడియా తో మాట్లాడారు ఈ పాలితులను పాలకులుగా చైతన్యపరిచెందుకే రాష్ట్రంలోని 33 జిల్లాలు, 119 నియోజకవర్గాలు, 12756 గ్రామాల్లో బిసి లు ఏకం కావాలి అని పిలుపునిచ్చారు

ఇందులో శ్రీ. కోలా.భాస్కర్ జాజుల శ్రీనివాస్ గౌడ్ మాస్ వ్యవస్థాపకులు శ్రీ కటకం. నర్సింగరావు గౌరవ అధ్యక్షులు గడ్డం.నర్సింహ గౌడ్, పూస.నర్సింహ, ఉపాధ్యక్షులు శ్రీ మద్దిదుర్గ.రాణి , విద్యా సాగర్, సంచాలకులు గుండ్ల.ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శి బచ్చన బోయిన శ్రీనివాస్ యాదవ్,చంద్ర శేఖర్,రవి,దశరత సాగర్ కార్యదర్శులు, ప్రచార కార్యదర్శిలు పాల్గొన్నారు.




## తిరుమలగిరి ఆర్టీఓ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ

సికింద్రాబాద్, జనవరి 08 (వాయిస్ టుడే ప్రతినిధి) : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో తిరుమలగిరి ఆర్టీఓ ఆధ్వర్యంలో సుమారు 300 మంది విద్యార్థులతో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం (ర్యాలీ) నిర్వహించారు. రోడ్డు భద్రత నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీఓ సాయిచరణ్ మాట్లాడుతూ, చిన్న వయసులోనే రోడ్డు భద్రతపై అవగాహన కలిగితే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు రోడ్డు భద్రత సందేశాన్ని తమ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శంకర్రాజు , ఎం. యెరిస్వామి, జైచందర్, ఎంవీఐ నేహా, నరసింహస్వామి, బోయిన్ పల్లి పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన మున్నూరుకాపు కాంగ్రెస్ నాయకుల బృందం



హైదరాబాద్ (వాయిస్ టుడే): తెలంగాణ క్యాబినెట్‌లో మున్నూరుకాపు సామాజికవర్గానికి మంత్రి పదవి కల్పించాలనే ప్రధాన డిమాండ్‌తో తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి చెందిన మున్నూరుకాపు నాయకుల బృందం, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో మున్నూరుకాపు సమాజం కీలక పాత్ర పోషించిందని, పార్టీ కోసం దశాబ్దాలుగా అంకితభావంతో పని చేసిన ఈ వర్గానికి ప్రభుత్వంలో సరైన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

70 ఏళ్ల స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారిగా తెలంగాణ క్యాబినెట్‌లో మున్నూరుకాపు సామాజికవర్గానికి ప్రాతినిధ్యం లేకుండా పోవడం బాధాకరమని, దీనివల్ల సమాజంలో తీవ్ర అసంతృప్తి నెలకొందని వారు తెలిపారు. జనాభాలో గణనీయమైన సంఖ్యలో ఉన్న మున్నూరుకాపు సమాజానికి క్యాబినెట్‌లో స్థానం కల్పించడం సామాజిక సమతుల్యత, న్యాయం దిశగా తీసుకునే కీలక నిర్ణయమవుతుందని అభిప్రాయపడ్డారు. అలాగే, పార్టీ బలోపేతంలో ఎప్పటికప్పుడు ముందుండే ఈ సమాజానికి తగిన రాజకీయ గౌరవం దక్కాలని కోరారు. దీనిపై స్పందించిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మున్నూరుకాపు నాయకుల విన్నపాన్ని సానుకూలంగా స్వీకరిస్తూ, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి, అలాగే పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. పార్టీ పరంగా అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ భేటీ ద్వారా మున్నూరుకాపు సమాజానికి సంబంధించిన సమస్యలు, రాజకీయ ప్రాతినిధ్యం అంశం పార్టీ లోపల మరింత బలంగా చర్చకు వచ్చే అవకాశం ఉందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి నేత రుద్ర సంతోష్, టిపిసిసి ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, గాలి అనిల్ కుమార్, గద్వాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజారెడ్డి, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు ఈవి శ్రీనివాస్, రాంభూపాల్, ఈర్ల కొమురయ్య, బొమ్మ శ్రీరామ్, ప్రవీణ్, రాజేశ్వర్, అల్లం భాస్కర్, తూము వినయ్ తదితర సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు ఒక వరం ఇందిరమ్మ ఇల్లులు

### బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్, జనవరి 08 : మేడ్చల్ నియోజకవర్గంలోని బోడుప్పల్ డివిజన్, పరిధిలోని అంబేద్కర్ నగర్ లో నిర్మితమైన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ పూజా కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ రాసాల వెంకటేష్, మాజీ కార్పొరేటర్ జక్కా రాములు, మాజీ ఎంపిటిసి నత్తి మైసయ్య, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అజయ్ యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పేద కుటుంబాలకు స్వంత గృహ సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్లు అందజేసింది. ఈ పథకం ద్వారా లక్షలాది కుటుంబాలకు లబ్ధి చేకూరింది అని తెలిపారు.లబ్ధిదారులు మాట్లాడుతూ, రూ. 5 లక్షల ఆర్థిక సాయంతో తమకు సొంత ఇల్లు కలగజేసినందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ వజ్రేష్ యాదవ్ కి జీవితాంతం రుణపడి ఉంటామని వారు పేర్కొన్నారు.

## తెలంగాణ జాగృతి పార్టీకై అధ్యయన కమిటీ ఏర్పాటు

### బీసీ కమిటీ సభ్యునిగా గొరిగే నర్సింహా కురుమ



సికింద్రాబాద్/మేడిపల్లి, జనవరి 08 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణలో మరో కొత్త పార్టీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. అందులో భాగంగా సుమారు 100 మందితో 30 విభాగాల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలు పది రోజులలో స్టీరింగ్ కమిటీకి నివేదిక ఇవ్వాలి అందులో భాగంగా బీసీ విభాగంలో కురుమ సామాజిక వర్గానికి చెందిన గొరిగే నరసింహ కురుమ జిఎన్ కే సభ్యునిగా అవకాశం కల్పించగా...కమిటీ సభ్యులు గా కోల శ్రీనివాస్,ఉడుతవారి సురేష్ గౌడ్, బండారి లావణ్య, తడిగొప్పల మల్లేష్,బండోజు మంజుల చారి లకు అవకాశం కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా గొరిగే నరసింహ కురుమ మాట్లాడుతూ పార్టీ నిర్మాణంలో నన్ను భాగస్వామ్యం చేసినందుకు కవితక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ బీసీలకు న్యాయం చేసి, బీసీలందరూ పార్టీని ఆదరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

## హక్కుల రక్షణకు సమష్టి కృషి...

### అర్ టి ఐ, హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ అసోసియేషన్ చైర్మన్ అజయ్ కుమార్...



సికింద్రాబాద్, జనవరి 08 (వాయిస్ టుడే ప్రతినిధి): మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయడంతో పాటు అర్ టి ఐ చట్టాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచడానికి అందరూ కృషి చేయాలని అర్ టి ఐ హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ అసోసియేషన్ చైర్మన్ అజయ్ కుమార్ సూచించారు. ఈ మేరకు అర్ టి ఐ హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో బాగంగా సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలుగా మౌనికా ధారా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం ఉపాధ్యక్షుడుగా విస్లావత్ చంద్ర, మహిళా విభాగం అధ్యక్షురాలుగా రోజా రాణి నియమితులయ్యారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ సంఘాన్ని బలోపేతం చేయాలని సూచించారు. అదే సమయంలో హక్కుల రక్షణకు కృషి చేయాలని, ముఖ్యంగా అర్ టి ఐ చట్టాలకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. యాక్టివిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కామేశ్ గాడి, సౌత్ ఇండియా చైర్మన్ ఆల్ఫా కృష్ణ, తెలంగాణ చీఫ్ ఇంచార్జీ డాక్టర్ అంకూర్ గౌతమ్ ముఖ్య అతిథులుగా హాజరైన ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు అందుకున్న నాగెల్లి



హైదరాబాద్: వాయిస్ టుడే : బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఆశీస్సులు నాగెల్లి మురళికి అందాయి. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి గ్రామానికి చెందిన నాగెల్లి మురళి ప్రస్తుతం హైదరాబాద్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో మాస్టర్ ఆఫ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ (ఎంపీఏ ఉ ఫోక్ ఆర్ట్స్) కోర్సును అభ్యసిస్తున్నారు. తెలంగాణ ఉద్యమ గాయకుడిగా గుర్తింపు పొందిన మురళి తన పుట్టినరోజు సందర్భంగా గురువారం సాయంత్రం తన అభిమాన నాయకుడు ఎంపీ వద్దిరాజు రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మురళికి శాలువా కప్పి, మిఠాయి తినిపించి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కళారంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షస్తూ ఆశీస్సులు అందజేశారు.

# తెలంగాణ ఇంచార్జి మీనాక్ష నటరాజన్‌ను కలిసిన తెలంగాణ కాంగ్రెస్ మున్నూరుకాపు నాయకుల బృందం



హైదరాబాద్ (వాయిస్ టుడే) తెలంగాణ క్యాబినెట్‌లో మున్నూరుకాపు సామాజికవర్గానికి మంత్రి పదవి కల్పించాలనే డిమాండ్‌తో తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి చెందిన మున్నూరుకాపు నాయకుల బృందం, ఏఐసిసి తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్ష నటరాజన్ మరియు ఏఐసిసి సెక్రటరీ విశ్వనాథన్ పెరుమాళ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి 70 ఏళ్ల స్వతంత్ర భారత చరిత్రలో మొట్టమొదటిసారిగా మున్నూరుకాపు సామాజికవర్గానికి తెలంగాణ క్యాబినెట్‌లో స్థానం కల్పించని పరిస్థితి ఏర్పడిందని, ఇది సమాజంలో తీవ్ర చర్చకు దారి తీస్తోందని ఏఐసిసి నేత రుద్ర సంతోష్ ఇంచార్జి మీనాక్ష నటరాజన్ కి విన్నవించారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమాల కాలం నుంచి ఇప్పటివరకు మున్నూరుకాపు సమాజం పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి, ఎన్నికల విజయాల్లో కీలక పాత్ర పోషించిందని నాయకులు గుర్తు చేశారు. జనాభాలో గణనీయమైన సంఖ్యలో ఉన్న మున్నూరుకాపు సమాజానికి క్యాబినెట్‌లో ప్రాతినిధ్యం కల్పించడం సామాజిక న్యాయం దిశగా కీలక అడుగుగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై స్పందించిన ఏఐసిసి ఇంచార్జి మీనాక్ష నటరాజన్, మున్నూరుకాపు నాయకుల విన్నపాన్ని సానుకూలంగా స్వీకరిస్తూ, ఈ డిమాండ్‌ను తప్పకుండా అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. పార్టీ పరంగా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆమె భరోసా ఇచ్చారు. అలాగే, రెండు మూడు రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా కలసి ఈ డిమాండ్‌ను నేరుగా తెలియజేయనున్నట్లు నాయకులు వెల్లడించారు. మున్నూరుకాపు సమాజానికి రాజకీయంగా తగిన గుర్తింపు కల్పించాల్సిన సమయం ఆసన్నమైందని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, గాలి అనిల్ కుమార్, గద్వాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజారెడ్డి, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు ఈవి శ్రీనివాస్, రాంభూపాల్, ఈర్ల కొమురయ్య, బొమ్మ శ్రీరామ్, ప్రవీణ్, రాజేశ్వర్, అల్లం భాస్కర్, తూము వినయ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వాయిస్ టుడే నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ రాజ్యసభ సభ్యులు వి.హెచ్. హనుమంత రావు



హైదరాబాద్ ; జనవరి 8(వాయిస్ టుడే): గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలో వాయిస్ టుడే న్యూస్ ఛానెల్, దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను హైదరాబాద్‌లో ఘనంగా ఆవిష్కరించారు. నగరంలోని ఒక ప్రముఖ నివాసంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు వి. హెచ్. హనుమంత రావు ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐసిసి నేత రుద్ర సంతోష్ ,మున్నూరు కాపు పటేల్ సంఘం అధ్యక్షులు డా. కొండ దేవయ్య పటేల్ , వాయిస్ టుడే న్యూస్ ఛానెల్, దినపత్రిక ఎండీ కొత్త లక్ష్మణ్ పటేల్ లు పాల్గొని వాయిస్ టుడే సంస్థకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో వాయిస్ టుడే మీడియా పోషిస్తున్న పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. మాజీ పీసీసీ అధ్యక్షులు వి. హెచ్. హనుమంత రావు మాట్లాడు తూ ప్రజాస్వామ్యంలో మీడియా కీలక భూమిక పోషిస్తుందని, ముఖ్యంగా పేదలు, బలహీన వర్గాల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే మీడియా సంస్థలకు ప్రజల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. వాయిస్ టుడే సంస్థ ప్రజల గొంతుకగా నిలవాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు శ్రీనివాస్, దాదె వెంకట్, మరో శ్రీనివాస్ పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వాయిస్ టుడే సంస్థ భవిష్యత్తులో మరింత బలంగా ఎదిగి, ప్రజాసేవా దృక్పథంతో జర్నలిజాన్ని కొనసాగించాలని వారు ఆకాంక్షంచారు.

## మదర్ డెయిరీ నూతన చైర్మన్‌గా ప్రభాకర్‌రెడ్డి



హైదరాబాద్: నార్మల్ మదర్ డెయిరీ నూతన ఛైర్మన్‌గా మందడి ప్రభాకర్‌రెడ్డి ఎన్నికయ్యారు. గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. నల్గొండ- రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నార్మల్ మదర్ డెయిరీకి ఇప్పటి వరకు చైర్మన్‌గా పనిచేసిన మధుసూదన్ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పాడి రైతుల పెండింగ్ బిల్లులు అందజేసేందుకు ఓ డైరెక్టర్ ముందుకు రావడంతో.. పాడి రైతుల సంక్షమం కోసం తన పదవిని త్యాగం చేస్తూ రాజీనామా చేసినట్టు మధుసుదన్ రెడ్డి పేర్కొన్నారు.

## దొడ్ల డెయిరీ మేనేజర్‌పై తల్వార్‌తో దాడి



కీసర: దొడ్ల డెయిరీ మేనేజర్‌పై పాల దుకాణం యజమాని దాడి చేసిన ఘటన మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో చోటుచేసుకుంది. కీసర కూడలిలో గురువారం తెల్లవారుజామున 6 గంటలకు ఈ ఘటన జరిగింది. పాల బిల్లు చెల్లించమని అడిగినందుకు తల్వార్‌తో దొడ్ల డెయిరీ మేనేజర్ శ్రీనివాస్‌పై దుకాణం యజమాని కిరణ్ దాడికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడిని వెంటనే ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మౌలాలికి చెందిన నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కిరణ్ కోసం కీసర పోలీసులు గాలింపుచేపట్టారు.



## జూబ్లీహిల్స్‌లో 99 టీవీ డిజిటల్ మీడియా స్టూడియో ప్రారంభం

### రిబ్బన్ కట్ చేసిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, జూబ్లీ హిల్స్ (వాయిస్ టుడే) : జూబ్లీ హిల్స్‌లోని కృష్ణ నగర్‌లో 99 టీవీ ఛానల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిజిటల్ మీడియా స్టూడియోను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి స్టూడియోను అధికారికంగా ప్రారంభించారు. స్టూడియో ప్రారంభోత్సవానికి 99 టీవీ ఛానల్ చైర్మన్ తోట చంద్రశేఖర్ దంపతులు ఐఏఎస్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, వంగవీటి మోహన్ రంగా కుమార్తె ఆశాకిరణ్ రంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 99 టీవీ ఛానల్ చైర్మన్ తోట చంద్రశేఖర్‌కు ఆత్మీయ సన్మానం నిర్వహించి, వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి పటాన్ని అందజేశారు. అలాగే 99 టీవీ ఛానల్ ద్వారా బీసీ రిజర్వేషన్ ఉద్యమానికి డిబేట్లు, న్యూస్ ద్వారా నిరంతరం కృషి చేస్తున్న ఎండీ అనిరుధ్, సీఈఓలకు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, జేడీ లక్ష్మనారాయణ, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్, వి ప్రకాశ్, ప్రేమ్ కుమార్ (జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే) పాల్గొన్నారు. అలాగే బీమవరం సూర్యనారాయణ, కాపు సత్యనారాయణ, దొరై రాజు, ఆకుల బాలకృష్ణ పటేల్ తదితర కాపు, బీసీ నాయకులు హాజరయ్యారు.







## దేశ ప్రతిష్టాత్మకమైన నల్సార్ యూనివర్సిటీలో ప్రవేశం సాధించిన ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థిని మహిమ కీర్తన సిరంగి



హైదరాబాద్, జనవరి 08: ప్రభుత్వ జూనియర్ కాలేజీ, కాచిగూడా (ఎంపీసీ ఉ ద్వితీయ సంవత్సరం) విద్యార్థిని మహిమ కీర్తన సిరంగి జూూ 2026 లో అద్భుత ర్యాంకు సాధించి, దేశంలోని ప్రతిష్ఠాత్మక న్యాయ విద్యాసంస్థ అయిన హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లాలో ప్రవేశం పొందింది. 7వ తేదీన విడుదల చేసిన మొదటి విడత సీట్ అలాట్మెంట్ ప్రక్రియ లో కీర్తనకు సీట్ అలాట్ అయ్యింది. మహిమ కీర్తన సిరంగి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 435 మార్కులు సాధించి తన విద్యా ప్రతిభను చాటుకుంది. చదువులతో పాటు క్రీడల్లోనూ ఆమె అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్‌లో జాతీయ స్థాయి క్రీడాకారిణిగా, అలాగే స్కూల్ గేమ్స్‌లో తెలంగాణ అండర్-19 చాంపియన్‌గా ఆమె గుర్తింపు పొందింది.

తమ కుమార్తెను ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చేర్పించడంలో కళాశాల అధ్యాపకులపై పూర్తి నమ్మకం ఉంచామని తల్లిదండ్రులు తెలిపారు. విద్యా, క్రీడా రంగాల్లో విద్యార్థులకు సమగ్ర సహకారం అందించిన కాచిగూడా ప్రభుత్వ జూనియర్ కాలేజీ బోధన మరియు బోధనేతర సిబ్బంది మహిమ విజయానికి ముఖ్య కారణమయ్యారని పేర్కొన్నారు. కీర్తన తల్లితండ్రులు ఇద్దరు ప్రభుత్వ అధికారులుగా పనిచేస్తూ కుమార్తెను ప్రభుత్వ కళాశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు. కీర్తన తండ్రి ప్రవీణ్ సిరంగి రక్షణ శాఖ లో అధికారి గా సేవలందిస్తున్నారు. తల్లి వై.ఎస్ . స్వర్ణ లత గతంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ, కాచిగూడా ప్రిన్సిపల్‌గా పనిచేయగా, ప్రస్తుతం వికారాబాద్ జిల్లా మార్పల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్నారు. కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. చిరంజీవి గారు, కళాశాల మొత్తం బోధన మరియు బోధనేతర సిబ్బందితో కలిసి మహిమను అభినందిస్తూ, ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుంచి దేశంలోని అగ్రశ్రేణి లా యూనివర్సిటీలో ప్రవేశం పొందడం కళాశాలకే గర్వకారణమని తెలిపారు. ఈ విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని ఆయన అన్నారు.



## వేడుకగా అయ్యప్పస్వామి ఇరుముడి పూజ

హైదరాబాద్, జనవరి 08: జవంతీశ్వరన్ అయ్యప్ప సేవాసంఘం ఆధ్వర్యంలో గురువారం కాచిగూడలోని తుల్జాభవన్ లో శ్రీ అయ్యప్పస్వామి మహాపడిపూజ, ఇరుముడి కార్యక్రమం వేడుకగా జరిగింది. అయ్యప్ప స్వామి మాలాధారులు శబరిమలలోని స్వామి సన్నిదికి వెళ్ళడానికి అయ్యప్పస్వామి పూజలు చేసి ఇరుముడి కట్టుకుని బయలుదేరి వెళ్లారు. వంద మందికిపైగా అయ్యప్ప స్వాములు, భక్తులు తుల్జాభవన్ నుంచి శబరిమలకు వెళ్లారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. బోసు గురుస్వామి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజలో రంగారావు గురుస్వామి, ప్రదీప్ కుమార్ గురుస్వామి, యాదగిరి గురుస్వామి, రఘువీర్ గురుస్వామి, రాజేందర్ కుమార్, లక్ష్మకాంతరావు, ప్రవీణ్ కుమార్, విజయ్కుమార్, సుబ్రహ్మణ్యం స్వామి, బాలాజీ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి బిజీబిజీ

### తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎస్సీ విభాగం చైర్మన్ గా నియామకమైన మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హైదరాబాద్ లో బిజీ బిజీగా గడిపారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్ష నటరాజన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా మాదిక సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు వేముల వీరేశం కాలే యాదయ్య, ప్రొఫెసర్ ఖాసిం తదితరులతో వెంట వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను కలిసి శాలువాతో సన్మానించారు. అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు పలువురు పార్టీ నాయకులను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువాలు కప్పి వారిని సన్మానించారు.

# సంక్రాంతి పండుగకు ఊరెళ్తున్నారా? తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించండి

## మధురానగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ హెచ్ ప్రభాకర్

జూబ్లీహిల్స్ 8 జనవరి (వాయిస్ టుడే): పట్టణ పరిధిలో చాలా మంది, సంక్రాంతి పండుగలకు తమ సొంతవూళ్లకు వెళ్లి జరుపు కుం టారు. ఇదే అదునుగా చూసుకొని కొంతమంది దొం గలు తాళాలు వేసి ఉన్న ఇండ్లలో చొరబడి తాళాలు పగొలగొట్టి దొంగతనాలు చేస్తుంటారు. ఈవిష యంపై జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని మధురానగర్ పోలీసెషన్ ఇన్స్పెక్టర్ హెచ్ ప్రభాకర్ పలు సూ చనలు చేశారు. మధురానగం పోలీసు ల సహకారం తీసుకుని, కొన్ని జాగ్రత్తలు పాటించాలని స్థానికులను కోరారు. తాళాలు వేసి ఊర్లకు వెళ్లేవారు విలువైన ఆభరణాలను బంగారం, డబ్బును ఇంట్లో పెట్టుకొని వెళ్ళ వద్దని, బ్యాంకు లాకర్లలోపెట్టుకుని వెళ్లాలని, అదే విధంగా మీ పక్కన




నివాసముంటున్న వారికి, మీ సమీ ప బంధువులకు ఊరికి వెళుతున్న విషయం చెప్పా లన్నారు. మీ ఇంటి పరిసరాలలో ఎవరైనా కొత్త వారు వచ్చిన యెడల గమనిస్తూ ఉండాలన్నారు. నమ్మక మైన వాచ్మెన్లను నిమించుకోవాలని, టు వీలర్ వాహ నాలకు తాళాలు వేసుకొని వెళ్లాల న్నారు. లో పల లైట్లువేసి ఉంచాలని, ఎవరిపైన అనుమానం వస్తే వెంటనే 100 నంబరుకుకాల్ చేయాలని, పోలీసు లుఅక్కడకు చేరేవరకు వారినిగమనిస్తూ ఉండాలన్నారు. ఊర్లకు వెళ్లేవారు, మీఇంటి నం బరు మీ ప్రాంతం వివరాలు పోలీస్ స్టేషన్లో తమ వివ రాలనుచెప్పి వెళ్లాలని, రాత్రి సమయంలో గస్తీ పోలీసులు తాళాలు వేసి ఉన్న మీఇంటి పరి సరా లలోఎవరైనా అనుమానితులు తారసపడిన యెడల, వారిని వెంటనే స్టేషన్కు తరలించి విచారించి చర్య లు తీసుకోవ డానికి అవకాశం ఉంటుం ద న్నారు. పోలీసుల సూచనలు తప్పకుండా పాటించా లని, దొం గతనాలు జరగకుండా అరికట్టుటకు మీ వంతు సహ కారం పోలీసులకు అందించాలని ఆయన కోరారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శుక్రవారం 9 జనవరి 2026

## ఏసీబీకి చిక్కిన కేయూ ఎస్సై శ్రీకాంత్

**పేకాట కేసు నుంచి తప్పించేందుకు లంచం డిమాండ్**

**రూ.15 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: హనుమకొండ జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మెరుపు దాడి చేసి కాకతీయ యూనివర్సిటీ (కేయూ) పోలీసు స్టేషన్ ఎస్సై శ్రీకాంత్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. పేకాట కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తిపై చర్యలు తీసుకోకుండా అతనికి అనుకూలంగా వ్యవహరించేందుకు ఎస్సై శ్రీకాంత్ 15 వేల రూపాయల నగదును డిమాండ్ చేశారు. డబ్బుల కోసం బాధితుడిని పదేపదే వేధిస్తూ ఎస్.ఐ ఇబ్బంది పెట్టడంతో ఆ వ్యక్తి అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించారు. బాధితుడి ఫిర్యాదును స్వీకరించిన ఏసీబీ అధికారులు పక్కా వ్యూహంతో వల పన్ని గురువారం బాధితుడి నుంచి 15 వేల రూపాయలు లంచం తీసుకుంటున్న సమయంలో ఆకస్మిక దాడి చేసి ఎస్సై శ్రీకాంత్ ను పట్టుకున్నారు. ఎస్సై నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్న అధికారులు, ఆయనను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. కేయూ పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీకాంత్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడటం సంచలనమై. 2026 సంవత్సరంలో ఏసీబీ అధికారులు ఉమ్మడి వరంగల్ జిల్లాలో కేసు నమోదు చేయడం ఇదే మొదటిది.



## పటేల్ క్రికెట్ లీగ్ సీజన్-3 పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ (వాయిస్ టుడే) : తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న పటేల్ క్రికెట్ లీగ్ సీజన్ఉ3 పోస్టర్‌ను మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్లహరి శంకర్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, పోరాట పటిమను పెంపొందిస్తాయని అన్నారు. సామాజిక ఐక్యతకు క్రీడలు వేదికలుగా మారుతున్నాయని, మున్నూరు కాపు పటేల్ యువతను ఒకతాటిపైకి తీసుకువచ్చేలా పటేల్ క్రికెట్ లీగ్ వంటి టోర్నమెంట్లు దోహదపడతాయని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు ఎదగాలంటే ఇలాంటి పోటీలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. టీఎంకేజేఎఫ్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్ పటేల్ కార్యదర్శి సుదల వెంకటరమణ పటేల్ మాట్లాడుతూ, పటేల్ క్రికెట్ లీగ్ సీజన్ఉ3 మ్యాచ్‌లు జనవరి 9 నుంచి 11, 2026 వరకు వేములవాడలో నిర్వహించనున్నారు. జనవరి 11న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. గతంలో నిర్వహించిన సీజన్లకు విశేష స్పందన లభించిందన్నారు. సీజన్ఉ1 (2024)లిలో జగిత్యాల జట్టు విజేతగా నిలవగా, లిసీజన్ఉ2 (2025)లిలో కర్ణాటక రాయచూర్ జట్టు టైటిల్ కైవసం చేసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం సహాయ కార్యదర్శి సుగుణాకర్ , రవి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు. టోర్నమెంట్‌కు సంబంధించిన పూర్తి వివరాల కోసం 6302970621, 94915 55446 నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.



## చిన్న పిల్లలపై నేరాలు-మైనర్ డ్రైవింగ్

**సంక్రాంతి సేవుల్లలో చైనా మాంజ చోరీలపై జాగ్రత్తలు**

పిట్లం జనవరి 8(వాయిస్ టుడే): కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండల కేంద్రంలోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కామారెడ్డి జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర ఐపీస్. ఆదేశానుసారం లింగంపేట సబ్–ఇన్పెక్టర్ .పి.దీపక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం నిర్వహించారు సైబర్ నేరాలు టోల్ ఫ్రీ నంబర్.1930, అత్యవసర సమయంలో డైల్ 100 కాల్ చేయాలని సేల్ ఫోన్స్ యూట్యూబ్.ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్ మహిళలపై జరుగు నేరాలు షీ టీమ్ సెల్ నంబర్ 8712686094 ఉపయోగించి పిర్యాదు చేయాలని అవగాహన కల్పించారు. పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్. రామంచ తిరుపతి హెడ్ కానిస్టేబుల్ యు.శేషరావు పిసిలు. ప్రభాకర్ సాయిలు. మాటల రూపంలో పాటల రూపంలో వివరించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జి హెడ్‌మాస్టర్‌శ్రీ.సిద్ధిక్, పాల్గొన్నారు.



## అంగన్వాడీలో చిన్నారులకు దుస్తుల పంపిణీ

ముదిగొండ మండలం జనవరి 8 వాయిస్ టుడే : ముదిగొండ మండలం గోకినేపల్లి గ్రామంలోని అంగన్వాడి పాఠశాలలో చిన్నపిల్లలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ పావని, సర్పంచ్ శ్రీను, ఉప సర్పంచ్ మీగడ శ్రీను పాల్గొని పిల్లలకు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, అంగన్వాడి పిల్లలకు దుస్తులు ఇవ్వడమే కాకుండా పాఠశాలకు అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించడంలో గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. చిన్నారులు ఆరోగ్యంగా, ఆనందంగా చదువుకునే వాతావరణం కల్పించడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, పిల్లలు, వారి తల్లులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వల్లభిలో ఆధ్యాత్మిక శోభ

**భక్తిశ్రద్ధలతో శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు**



ముదిగొండ మండలం జనవరి 8 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని వల్లభి గ్రామములోని శివాలయం నేడు అయ్యప్ప నామస్మరణతో ఆధ్యాత్మికంగా పులకించిపోయింది రాధాకృష్ణ గురుస్వామి పర్యవేక్షణలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఇరుముడి కట్టు కార్యక్రమంలో మొత్తం 96 మంది అయ్యప్ప స్వాములు పాల్గొని, శబరిమల క్షేత్ర దర్శనానికి సాయంత్రం వేళ ప్రయాణమయ్యారు. తెల్లవారుజాము నుండే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం, గురుస్వామి రాధాకృష్ణ శాస్త్రోక్తంగా స్వాములకు ఇరుముడి కట్టారు. ఈ వేడుకలో వల్లభి అయ్యప్ప పీఠం గురుస్వాములు మిరియాల ప్రసాద్ స్వామి, వట్టికూటి సైదులు గౌడ్ స్వామి, మరియు పిల్లలమర్రి రవి స్వామి పాల్గొని స్వాములకు దిశానిర్దేశం చేశారు.మండల దీక్ష పూర్తి చేసుకున్న స్వాములు, శివాలయం నుండి "స్వామియే శరణం అయ్యప్ప" అనే నినాదాల మధ్య మేళతాళాలతో ఊరేగింపుగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఇతర గురుస్వాములు, భక్తులు మరియు స్వాముల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రకు వెళ్తున్న వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఆలయ ప్రాంగణమంతా అయ్యప్ప స్వామి కీర్తనలతో, భక్తి పారవశ్యంతో మారుమోగింది.




## రోడ్డు భద్రతా నియమాల గురించి ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు

**జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా ర్యాలీ కార్యక్రమం....**

**డ్రైవర్లంతా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి**

**మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ యోగేశ్వర్ జాదవ్....**

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 8 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో హుస్నాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ యోగేశ్వర్ జాదవ్, స్థానిక ఎస్సై లక్ష్మరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ భద్రత రహదారి మాసోత్సవాలు సందర్భంగా పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా మల్లె చెట్టు చౌరస్తా మీద ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సడక్ సురక్ష అభియాన్ కార్యక్రమం.అనంతరం మాట్లాడుతూ జాతీయ భద్రత మాసోత్సవాలు జనవరి 31వరకు నిర్వహిస్తున్నామని. ఆటో డ్రైవర్ల అంతా ప్రయాణికులను భద్రంగా సురక్షతంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత ఆటో డ్రైవర్లదే అని అన్నారు. రోడ్లపై సిగ్నల్స్ క్రాస్ చేయవద్దని డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు అంతేకాకుండా మద్యం తాగి వాహనం నడపవద్దని ఏదైనా అనారోగ్య సమస్య వస్తే వెంటనే వాహనం పక్కకు ఉంచి వైద్యం చేయించుకోవాలని ప్రతి రోజు అందరూ యూనిఫామ్ ధరించి ఆటో నడపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో సిబ్బంది రవీందర్ వెంకటేష్ మరియు సివిల్ పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కబడ్డీ పోటీలో సిల్వర్ మెడల్ సాధించిన కస్తూర్బా కళాశాల విద్యార్థిని బానోతు సునిత

**విద్యార్థినిని అభినందించిన కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ ఇందిరా**



ముదిగొండ మండలం జనవరి 8 వాయిస్ టుడే : ముదిగొండ మండలం పరిధిలోని న్యూ లక్ష్మపురం కస్తూర్బా విద్యాలయంలో బానోతు సునిత ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతుంది నవంబర్ 5 నుండి 10 వరకు గోవాలో నేషనల్ యూత్ స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ల నిర్వహించిన 'నేషనల్ యూత్ గేమ్స్ ఛాంపియన్షిప్ -2026 పోటీలకు రాష్ట్రం తరుపున ప్రాతినిధ్యం వహించారు. 17 ఏళ్ల వయసు కేటగిరిలో కబడ్డీ పోటీల్లో 4 రాష్ట్రాలతో తలపడి రెండవ స్థానం దక్కించుకొని వెండి పథకం కైవసం చేసుకుంది ప్రస్తుతం బానోత్ సునీత అంతర్జాతీయ పోటీలకు ఎంపికైంది, డిసెంబర్ డిసెంబర్ 29 నుండి జనవరి 5 వరకు అంతర్జాతీయ కబడ్డీ పోటీలు నేపాల్ లో జరిగిన కబడ్డీ పోటీల్లో క్రీడాకారిణి సునీత రెండవ స్థానం సాధించి సిల్వర్ మెడల్ సొంతం చేసుకుంది ఈ సందర్భంగా కే జీ బీ వి స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిరా విద్యార్థినిని శాలువాతో సత్కరించి అభినందించారు అనంతరం తనకు ఆర్థిక సాయం అందించిన ప్రతి ఒకరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## టెట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణ

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 8: టెట్ఉ2026 పరీక్షల నిర్వహణలో భాగంగా గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అబ్దుల్ కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజికల్ సైన్సెస్‌లో నిర్వహించిన టెట్ పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ పరీక్ష కేంద్రంలో సెషన్ఉ×కు మొత్తం 100 మంది అభ్యర్థులు కేటాయించగా, అందులో 87 మంది హాజరై 13 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. అదే విధంగా సెషన్ఉ××కు 100 మంది అభ్యర్థులు కేటాయించబడగా, 56 మంది హాజరై 44 మంది గైర్హాజరయ్యారని కలెక్టర్ వివరించారు. రెండు సెషన్లలోనూ పరీక్షలు ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడంతో పాటు, పరీక్ష నియమ నిబంధనలు కట్టుదిట్టంగా అమలు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.




## జర్నలిస్టులకు, న్యాయవాదులకు రక్షణ కరువు

**హై కోర్ట్ న్యాయవాది వి.రఘునాథ్**

జగిత్యాల్ (వాయిస్ టుడే) జనవరి 8: నేడు మన దేశంలో న్యాయం కోసం ఆరాటపడే జర్నలిస్టులకు, న్యాయవాదులకు రక్షణ లేకుండా పోయిందని సీనియర్ హై కోర్టు న్యాయవాది వి.రఘునాథ్ అన్నారు. జగిత్యాలలో వారు మాట్లాడారు.... దేశంలో నాలుగవ స్తంభం జర్నలిస్ట్ లని పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా న్యాయవాదులను, జర్నలిస్టులను చిన్న చూపు చూస్తూ ఎలాంటి హక్కులు కల్పించడం లేదన్నారు. హక్కుల సాధన కోసం ఇంకా కూడా పోరాటాలు చేసినా ఫలితాలు శూన్యం అవుతున్నాయని తెలిపారు. కలిసి కట్టుగా ఒక ప్రణాళిక బద్ధంగా జర్నలిస్టులు, న్యాయవాదులు మన హక్కుల కోసం,ప్రజల హక్కుల కోసం తెగించి కోట్లాడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని ఆయన సూచించారు. కనీసం అధికారికంగా వారు చిన్న పెద్ద సులక లేకుండా జర్నలిస్టులకు, న్యాయ వాదులకు ఒక గుర్తింపు, ఒక గౌరవం కూడా లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



## మొదలైన ఎలక్షన్ ప్రక్రియ పోలింగ్ కేంద్రాల పరిశీలన

**పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు పరిశీలించిన పురపాలక సంఘ కమిషనర్ తాటి మల్లికార్జున్ గౌడ్**

హుస్నాబాద్ ప్రతినిధి, వాయిస్ టుడే ప్రతినిధి జనవరి 9 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు సిడి డిఎంఎ ఆదేశాల ప్రకారం ఈరోజు పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను పురపాలక సంఘ కమిషనర్ డి మల్లికార్జున్ గౌడ్ సందర్శించారు పోలింగ్ నిర్వహించే కేంద్రాలలో టాయిలెట్స్ ఎలక్ట్రికల్ సౌకర్యాలు మరియు ర్యాంపులను వాటర్ సౌకర్యం అన్ని రకాల సౌకర్యాలను పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఈ పృథ్వీరాజ్ సానిటరీ ఇన్స్పెక్టర్ బాల్ ఎల్లం టి పి బి ఓ సాయి హర్షిత పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణులకు న్యాయం జరిగేలా చూస్తా!

**రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేము నరేందర్ రెడ్డి**

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా జనవరి-08 వాయిస్ టుడే : రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రస్తావిస్తూ వాటి పరిష్కారం కోసం రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. అంతేకాకుండా విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వపరంగా సహాయం అందేలా మరో ముందడుగు వేస్తూ, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేము నరేందర్ రెడ్డి ని , స్వయంగా కలిసి, విశ్వబ్రాహ్మణుల నాయకులను,తీసుకువెళ్లగా ఈ సందర్భంగా అక్రమ రికవరీలు, కార్పొరేట్ వ్యవస్థ వల్ల ఎదురవుతున్న ఇబ్బందులు, వెండి,బంగారం ధరలు విపరీతంగా పెరగడం కారణంగా స్వర్ణకారులకు పని లేకుండా పోవడం వంటి అనేక సమస్యలను విపులంగా విన్నవించారు. ఈ సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి, విశ్వబ్రాహ్మణులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, అలాగే విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. దీనికి స్పందించిన వేము నరేందర్ రెడ్డి , తప్పకుండా ఎమ్మెల్యేతో కలిసి ముఖ్యమంత్రి ద్వారా ఈ సమస్యల పరిష్కారానికి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ నాయకులు వేము



నరేందర్ రెడ్డిని సన్మానించి వినతిపత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా విశ్వబ్రాహ్మణ నాయకులు వింజామూరి రాఘవచారి, వడ్ల హనుమాండ్లు, కందుకూరి పూర్ణాచారి,కందుకూరి ప్రకాష్ రావు పెద్దన్న రంగు శ్రీనివాస్, దేవరకొండ రాజు, బానాల లక్ష్మణ్, కాకర్ల నర్సింహాచారి, దేవరకొండ చంద్రమౌళి, కట్ట సంజీవ్ తదితరులు పాల్గొన్నారు..



# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

## మోటార్ వాహనాల తనిఖీ అధికారి సంగం వెంకట పుల్లయ్య,

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 8 : రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా అరికట్టాలంటే రవాణా శాఖ అధికారుల చర్యలతో పాటు ప్రజల బాధ్యతాయుతమైన భాగస్వామ్యం అనివార్యమని భద్రాచలం మోటార్ వాహనాల తనిఖీ అధికారి సంగం వెంకట పుల్లయ్య అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ఉ 2026లో భాగంగా, గురువారం భద్రాచలం రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యాలయానికి వివిధ సేవల నిమిత్తం వచ్చిన దరఖాస్తుదారులు, వాహనదారులు సాధారణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగం చేయాలని సూచించారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్ లను గౌరవించి, ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తేనే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ప్రజల్లో రోడ్డు భద్రతపై జాగ్రత్తను పెంపొందించడంలో కీలకంగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శివయ్య, సిబ్బంది భీముడు తదితరులు పాల్గొన్నారు. పొల్యూషన్ సర్టిఫికెట్లు, రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్లు, బ్లాక్ ఫిల్మ్స్‌పై స్పెషల్ డ్రైవ్ భద్రాచలంలోని కూనవరం రోడ్డులో వాహనాల తనిఖీ కార్యక్రమం (స్పెషల్ డ్రైవ్) నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఒక వాహనాన్ని సీజ్ చేయడం జరిగింది. వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్లు మోటార్ వాహనాల చట్టం (మోటర్ వెహికల్ యాక్ట్) ప్రకారం తప్పనిసరిగా ఉండాలని, అలాగే పొల్యూషన్ సర్టిఫికెట్ లేకపోవడం, బ్లాక్ ఫిల్మ్స్ వినియోగం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎం.వి.ఐ. సంగం వెంకట పుల్లయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం వి ఐ, బి రాజశేఖర రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## మెట్రో దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మరెడ్డి



జడ్చర్ల, వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా జనవరి 8 : హైదరాబాద్ లోని మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మరెడ్డి నివాసంలోని జడ్చర్ల మెట్రో దినపత్రిక రిపోర్టర్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మెట్రో దినపత్రిక నూతన సంవత్సరం క్యాలెండర్ ను రాష్ట్ర మాజీ మంత్రివర్యులు బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సి లక్ష్మరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా ఉంటూ నీతి నిజాయితీగా నిర్భంయంగా కలిగి ఉండి ప్రజలతో కలిగి మంచి చేసే కార్యక్రమంలో పాల్గొని నిర్భయంగా వార్తలు రాస్తూ ముందుకు సాగాలని మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి రిపోర్టర్ కృష్ణ, స్ఫూర్తి న్యూస్ రిపోర్టర్ ఫారుక్, బిఆర్ఎస్ నాయకులు కిరణ్, రాములు ,సందిప్ తదితరులు పాల్గొన్నారు.



## ఉమర్ ఖాలీద్, సర్జీల్ ఇమామ్‌ల బెయిల్ నిరాకరిస్తూ సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు ప్రాథమిక హక్కుల ఉల్లంఘనను ఆమోదించడమే!

### వారిని వెంటనే విడుదల చేయాలి!

### ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్

మిర్యాలగూడ జనవరి 8 (వాయిస్ టుడే ): మిర్యాలగూడ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద ఉమర్ ఖలీద్, సర్జిల్ ఇమామ్ లకు సుప్రీం కోర్ట్ బెయిల్ నిరాకరిస్తూ ఇచ్చిన తీర్పు, ఈ దేశంలో కోర్టులో న్యాయాన్ని కాపాడడం లేదని అన్నారు ప్రభుత్వాల సూచనల మేరకు పనిచేస్తూ ప్రజల ప్రాథమిక హక్కులు హరించబడడాన్ని సమర్థిస్తున్నాయని, దేశంలో ప్రజాస్వామ్యం ప్రజల హక్కులు కాపాడడంలో న్యాయస్థానాలు విఫలమవు తున్నాయంటూ, ఈ స్థితి దేశంలో ప్రజాస్వామ్యం అడుగంటి పోవడాన్ని సూచిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు, ఇక దేశంలో మీడియా కానీ, చట్టసభలు గానీ, న్యాయ వ్యవస్థ గాని స్వతంత్రంగా నిస్పాక్షపాతంగా పనిచేసే పరిస్థితి లేదని, ఈ పరిస్థితిని ప్రజలు పట్టించుకోకపోతే మొత్తం ప్రజాస్వామ్యమే అడుగంటి పోతుందని అంటూ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ సంఘాల ప్రతినిధులు, హక్కుల సంఘాల కార్యకర్తలు ముస్లిం సమాజ ప్రతినిధులు పాల్గొని నినదించారు. ఉమర్ ఖలీద్ సర్జిల్ ఇమామ్ లను వెంటనే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కోరుకునే వారందరూ పట్టించుకోవాల్సిన, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన పరిస్థితి దాపురించింది అని ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన ప్రదర్శనలో జి ఉదయ, రామయ్య, అంబటి నాగయ్య, జియావుద్దీన్, మౌసం హుస్సేన్, శర్మ, నారాయణరెడ్డి, కిరణ్మయి, హాఫీజ్ లు పాల్గొన్నారు.



## పెరుగుతున్న చలి తీవ్రత ప్రజలు

ఝరాసంగం జనవరి 8 (వాయిస్ టుడే): జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంగం మండలంలో చలి తీవ్రత తీవ్రస్థాయికి పెరిగిపోయింది సాయంత్రం ఐదు గంటల నుంచి ఉదయం తోమిది వరకు చలి ఎక్కువగా ఉంటుంది కాబట్టి వృద్ధులు జాగ్రత్తలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని. జరిగింది.తెలంగాణలో చలి తీవ్రత పెరుగుతోంది, ముఖ్యంగా ఉత్తర భారతదేశం నుండి వీస్తున్న శీతల గాలుల వల్ల చలి పులి పంజా విసురుతోంది, దీంతో పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది, కొన్ని ప్రాంతాల్లో గత పదేళ్ల రికార్డులు బద్దలు కొడుతూ అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, చలి తీవ్రత రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని సూచనలు ఉన్నాయి, ముఖ్యంగా జహీరాబాద్ కోహీర్ ఝరాసంగం వంటి ప్రాంతాల్లో 4.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం .. రూ.2.50 లక్షల ఆస్తి నష్టం



ఝరాసంగం జనవరి 08 (వాయిస్ టుడే ): ఝరాసంగం మండల కేంద్రమైన ఎడకులపల్లి గ్రామంలో గురువారం ఉదయం విషాదకర సంఘటన చోటుచేసుకుంది. రైతు దంపతులు హుమాబాద్ వినోద, సిద్ధన్నకు చెందిన నివాస గృహంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. కుటుంబ సభ్యులు పొలాల్లో పనికి వెళ్లిన సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇంట్లో ఉన్న సామగ్రి పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో ఇంట్లో దాచుకున్న రూ.1.50 లక్షల నగదు, ఖరీదైన పట్టు చీరలు, టీవీ, అల్మారాతో పాటు నిత్యావసర సరుకులు, వంట పాత్రలు పూర్తిగా కాలిపోయాయి. మొత్తం ఆస్తి నష్టం సుమారు రూ.2.50 లక్షల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. సమాచారం అందుకున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాయికిరణ్‌తో పాటు స్థానిక అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబానికి తగిన ప్రభుత్వ పరిహారం అందేలా నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని వారు హామీ ఇచ్చారు.

## కక్షపూరితంగానే నన్ను ఇబ్బంది పెడుతున్నారు

### కొలువుకు వెళ్తే కాదని పొమ్మంటున్నారు..

### ఓ మల్టీపర్పస్ కార్మికుని ఆవేదన..



మాడ్గులపల్లి జనవరి 8 (వాయిస్ టుడే): ఆ గ్రామములో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ గా కొలువు చేస్తున్నాడు. దాంతో వచ్చే జీతంతోటే తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కొలువు లో ఉన్నప్పటినుండి అట్టి గ్రామపంచాయతీ తాళాలు అతని దగ్గరే ఉండేవి. ఏమైందో ఏమో కానీ స్థానిక ఎన్నికలు రావడం అతని కొలువుకు గుదిబండగా మారింది. అతని వద్ద ఉన్న గ్రామపంచాయతీ తాళాలు సర్పంచ్ కు ఇవ్వమని ఓవైపు ఒత్తిడి. దీంతో దిక్కుతోచని స్థితిలో డైలమాలో పడిపోయాడు. ఎప్పటి మాదిరిగానే తన గ్రామపంచాయతీ వద్దకు పనికి వెళుతున్నాడు అయినప్పటికీ వర్కర్ అనే విషయాన్ని మరిచి గ్రామపంచాయతీ చెందిన ఇతర సిబ్బంది కార్యదర్శి తమకు ఇతను ఎవరో తెలియడంటూ ప్రవర్తిస్తున్నారని అట్టి వర్కర్ అయినటువంటి కుక్కముడి వెంకటయ్య ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసిన కానుండి తనపై కక్షపూరితంగా కావాలని ఇబ్బందులకు వేధింపులకు గురి చేస్తున్నారని కన్నీరు మున్నీరుగా విలేకరుల ఎదుట విలపించారు.గురువారం గ్రామపంచాయతీ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ నేనేం పాపం చేశాను నన్నెందుకు అంటరాని వారిగా చూస్తున్నారని విలపిస్తూ కార్యదర్శి ఎదుట కన్నీరు పెట్టుకున్నారు. దీంతో నా కుటుంబం రోడ్డు పడ్డదని విలపిస్తూ వాపోయారు. నేను నిజాయితీ గా పని చేయడం వల్లనే నాకు ఉత్తమ గ్రామ పంచాయతీ వర్కర్ గా అవార్డు కుడా తీసుకున్నాను అని విలేకరులకు తెలిపారు.నాకు గ్రామ పంచాయతీలు మల్టీపర్పస్ వర్కర్ గా పని చేస్తున్నప్పటికీ ఆన్లైన్లో తన పేరు నమోదు అయినప్పటికీ కావాలని నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నిరసన వ్యక్తం చేస్తున్న వెంకటయ్యకు మద్దతుగా స్థానిక గ్రామ ప్రజలు అండగా నిలిచి తమ మద్దతు తెలిపారు. ఈ విషయమై కార్యదర్శి ని వివరణ అడగగా మేము వెంకటయ్య అనే వ్యక్తిని గ్రామపంచాయితి నుండి తీసివేయలేదని తాళాలు తీసుకోవడం మాత్రం నిజమేనని ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఏం జరిగిందో విషయం నాకు తెలియదని నాకు ఒక రోజు సమయం ఇస్తే కనుక్కొని మీకు పూర్తిగా వివరాలు తెలియజేస్తారని ఈ సందర్భంగా కార్యదర్శి వివరణ ఇచ్చారు.



## నిరుపేద అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం ధాతృత్వం చాటుకున్న మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా

ఝరాసంగం జనవరి 08 (వాయిస్ టుడే) : జహీరాబాద్ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అస్మా గారు నిరుపేద కుటుంబానికి చెందిన ఒక యువతి వివాహం కోసం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అస్మా. మాట్లాడుతూ, "మహిళల సాధికారత కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం. పేద కుటుంబాల్లో అమ్మాయిల వివాహాలకు కలిగే ఆర్థిక భారాన్ని తగ్గించడానికే ఈ సహాయం అందిస్తున్నాం. అమ్మాయిల భద్రత, సంక్షమం, అభివృద్ధి కోసం మహిళా కాంగ్రెస్ ఎల్లప్పుడూ ముందుంటుంది," అని తెలిపారు. సహాయాన్ని యువతి తల్లి నూర్జహాన్ బేగం. ఆమె సోదరుడు స్వీకరించారు. అస్మా. సేవాభావానికి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.



## అక్షరమాలే ఆయుధం అమ్మల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జనవరి-08 (వాయిస్ టుడే): సుల్తానాబాద్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ మీటింగ్ హాల్ యందు ఎ ఎల్ ఎఫ్ అధ్యక్షులకు,ఓబి మెంబర్లకు, రిసోర్స్ పర్సన్ లకు ఉల్లాస్ అమ్మకు అక్షరమాల శిక్షణా కార్యక్రమం నిర్వహించనైనది. ఈ కార్యక్రమం లో భాగంగా స్వశక్తి సంఘ సభ్యులలో ఉన్న నిరక్షరాస్య సభ్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుటకు ప్రతి రోజు ప్రభుత్వం సమకూర్చిన పాఠ్య పుస్తకముల ద్వారా చదువు నేర్పించుటకు శిక్షణా కార్యక్రమములు నిర్వహించుటకు గాను తెలియజేయనైనది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ,మున్సిపల్ మేనేజర్ అలీమోద్దీన్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వయోజన విద్యా శాఖ శ్రీనివాస్, సిఓ స్వరూప తో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యూరియా నిల్వలపై క్షత్రస్థాయి తనిఖీలు

### జిల్లా సహకార అధికారి శ్రీ మాల

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జనవరి-08 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల సహకార సంఘంలో యూరియా నిల్వను పరిశీలించిన, జిల్లా సహకార అధికారి శ్రీ మాల ఈ సందర్భంగా మాట్లాడుతూ యాప్ ద్వారా అమ్మకాలను రైతు సోదరులను అడిగి తెలుసుకున్నారు.ఇందుకు గాను రైతు సోదరులు ఏలాంటి లైన్ లో నిలబడి తీసుకోవాల్సిన అవసరం లేదు,కావలసినప్పుడు ఇంటి వద్ద నుండి యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకుని పొందుటకు చాలా సౌలభ్యంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎండి ఇంతియాజ్ అలీ, కేడిసిసిబి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కరీంనగర్, సంఘ కార్యదర్శి వల్ల కొండ రమేష్, సిబ్బంది పరశురాములు, సంపత్, సతీష్, శ్రవణ్ తో పాటు రైతు సోదరులు హమాలీలు ఉన్నారు.



## పెద్దాయపల్లిలో 200 కోట్లతో పాఠశాల పనుల ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా (ప్రతినిధి ) జనవరి 8 : జడ్చర్ల/ బాలానగర్ మండలంలోని పెద్దాయపల్లి సమీపంలో సుమారు ?200 కోట్ల నిధులతో మెగా కంపెనీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణ పనులను గురువారం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి , ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ , గత సంవత్సరం ఆర్ ఎం.బి శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని గుర్తు చేశారు. జడ్చర్ల నియోజకవర్గానికి విద్యా రంగంలో విప్లవాత్మక మార్పు తీసుకువచ్చే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దాదాపు ?200 కోట్ల నిధులను ఈ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ భారీ విద్యా ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలను మెగా కంపెనీ చేపట్టిందని, రెండు సంవత్సరాల వ్యవధిలో నాణ్యమైన నిర్మాణ ప్రమాణాలతో పనులను పూర్తి చేస్తామని కంపెనీ ప్రతినిధులు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ పాఠశాల నిర్మాణం పూర్తయిన అనంతరం జడ్చర్ల నియోజకవర్గంలోని అనేకమంది నిరుపేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రానుందని, విద్యా రంగంలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తెలిపారు. విద్యాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు భవిష్యత్ తరాలకు బలమైన పునాది వేస్తాయని ఆయన పేర్కొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి,

**సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో నెలలో 100 ఇండ్లు ప్రారంభానికి సిద్ధం చేయాలి.**

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్.**

**సిరిసిల్ల 8 వార్డ్ లో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన.**

రాజన్న సిరిసిల్ల జిల్లా; జనవరి 08: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ను త్వరి తగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డ్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను గురువారం ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. వార్డ్ లోని బదుగు లక్ష్మ, బదుగు బాబు సునీత, కత్తెర లక్ష్మ, బదుగు ప్రియాంక ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటుండగా ఇంచార్జి కలెక్టర్ వెళ్లి లబ్దిదారులతో మాట్లాడారు. ఇల్లు ఎప్పుడు మొదలు పెట్టారు? ప్రభుత్వ సహాయం అందుతుందా తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 808 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, వాటిలో 554 ఇండ్లకు ముగ్గు పోశారని, 461 ఇండ్లు బేస్ మెంట్ లెవెల్, 326 గోడల లెవెల్ లో, 250 స్లాబ్ లెవెల్ లో ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ వెల్లడించారు. ముగ్గ పోసిన వారితో పనులు మొదలు పెట్టించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు, అక్కడి నుంచి స్లాబ్ లెవెల్ కు, తుది దశ పనులు పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో స్లాబ్ లెవెల్ లో ఉన్న ఇండ్లలో ఈ నెలలో 100 పూర్తి చేసి, గృహ ప్రవేశానిక్ సిద్ధం చేయాలని ఆదేశించారు. లబ్దిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని, నూతన గృహ ప్రవేశానికి తాను హాజరు అవుతానని తెలిపారు. మున్సిపల్, హౌసింగ్, వార్డ్ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని నిత్యం పరిశీలించాలని సూచించారు. లబ్దిదారులకు ఇటుకలు ఇతర సామగ్రి అందుబాటులో ఉండేలా.. సరైన ధరకు వచ్చేలా హౌసింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. పురోగతిలో ఉన్న ఇండ్ల ఫోటోలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్ లోడ్ చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో హౌసింగ్ పీడీ శంకర్, మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాషా పాల్గొన్నారు.




## భవన నిర్మాణ సంక్షమ నిధి దుర్వినియోగం కాకుండా చూడాలి

సిరిసిల్ల (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా; జనవరి 8 : తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర కార్య వర్గ సమావేశం హైదరాబాద్ లోని, హిమాయత్ నగర్ లో గల ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ.. భవన నిర్మాణ సంక్షమ నిధిలోని డబ్బులు దుర్వినియోగం కాకుండా చూడాలని, మెడికల్ టెస్టుల పేరుతో సిఎస్సి సంస్థ చేస్తున్న టెస్టులు ఆపాలని, కార్మికుని కూతురు పెండ్లికి లక్ష రూపాయలు, డెలివరీ కి 50 వేలు, 55 సంవత్సరాలు నిండిన కార్మి కులకు 5 వేల పెన్షన్ ఇవ్వాలని, కార్మికుల పిల్లలకు స్కాలర్ షిప్ లు ఇవ్వాలని, పనిచేసే చోట సేఫ్టీ నిబంధనలు పాటించేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## కృష్ణవేణి స్కూల్లో (సరస్వతి బ్లాక్)లో ముందస్తు సంక్రాంతి వేడుకలు



వేములవాడ/ రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మెయిన్ బ్రాంచ్‌లో ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి సంక్రాంతి పండుగ విశిష్టతను కళ్లకు కట్టినట్టుగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ శ్రీ సన్నిధి వెంకట కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులు భోగభాగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షంచారు. వేడుకల్లో భాగంగా చిన్నారులు పండుగ సంప్రదాయాలను ప్రదర్శించగా, పెద్ద తరగతి విద్యార్థులు రంగోలి పోటీల్లో పాల్గొన్నారు. అలాగే బాలురు కైట్ ఫెస్ట్‌లో ఉత్సాహంగా పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు డైరెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు.

# గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి): వేములవాడ పట్టణంలో రాజన్న సిరిసిల్ల జిల్లాశ్రీ కృష్ణ బలరామ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన యాదవ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మానం నిర్వహించగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. అనంతరం సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు..

ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు అభినందించారు.. ప్రజలు పలు సందర్భాల్లో ప్రశ్నించే గొంతుకలకు అవకాశం ఇస్తున్నారని అందులో భాగంగా నేడు మీరందరూ గెలిచి రావడం జరిగింది అన్నారు. నేడు జరిగే సన్మానం మీపై మరింత బాధ్యత పెంచుతుందని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ముందుకు పోవాలని అన్నారు..

అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు.. తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.. కులం ఒక బలం బలగం అని ఇతర కులాలను కలుపుతూ ముందుకు పోవాలన్నారు. మొన్నటి ఎన్నికల్లో చాలామంది బీసీ బిడ్డలు జనరల్ స్థానాల్లో ఎన్నికవ్వడం శుభ పరిణామం అన్నారు.. రాజ్యాంగ సవరణ ద్వారా రాజీవ్ గాంధీ ఢిల్లీ నుంచి నిధులు నేరుగా పల్లెల్లోకి వచ్చేలా చేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేశారని తెలిపారు.. గత పాలకులు ప్రజల మద్దతుతో గెలిచి మన ప్రాంతాన్ని పూర్తిగా విస్మరించారని వేములవాడ వెనుకబాడుతనానికి కారణం అయ్యారని పేర్కొన్నారు...ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేములవాడ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు... నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు. పట్టణంలో 50 ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు రోడ్డు పనులు, 150 కోట్లతో రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా మార్చడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.. యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. నా గెలుపులో సైతం యాదవులు క్రియాశీలంగా పనిచేశారన్నారు. యాదవుల సభ్యులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానాని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబటి సంతోష్ యాదవ్, జెకె యాదవ్, సంఘ స్వామి యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, తిరుపతి బాబు యాదవ్, సిద్రం ప్రసాద్ యాదవ్, మామిండ్ల పర్శరాములు యాదవ్, కాశవేని మహేష్, మల్లేశం, సత్తయ్య యాదవ్, జక్కుల మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గాలి రాముని అభినందించిన మాజీ ఎంపీ నామా



ముదిగొండ, జనవరి 8 వాయిస్ టుడే : మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు నిలయంలో వారి పిలుపుమేరకు ముదిగొండ మండల పరిధిలోని చిరుమర్రి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గాలి రాము వారి సతీమణి రేవతి వారిని మర్యాదపూర్వకంగా కలిశారు ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలిచినందుకు గాను నాకు చాలా సంతోషం ఉందని వారిని అభినందిస్తూ భవిష్యత్తు మీ యువతరానిది అంటూ పార్టీ బలోపేతానికి గ్రామాలలో కృషి చేయాలంటూ పార్టీ తీసుకున్న ఏ నిర్ణయానికైనా కట్టుబడి ఉండాలని మాజీ ఎంపీ నాగేశ్వరరావు అన్నారు.

## బండి సంజయ్ చేతుల మీదుగా దుబ్బ రాజన్న జాతర పోస్టర్ ఆవిష్కరణ

**జనవరి 17, 18 తేదీల్లో నాగయ్యపల్లిలో దుబ్బ రాజన్న స్వామి జాతర**



వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి): వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామంలో వెలసిన గ్రామ దేవత శ్రీ దుబ్బ రాజన్న స్వామి వారి జాతర ఈ నెల 17, 18 తేదీల్లో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించనున్న నేపథ్యంలో జాతర పోస్టర్‌ను కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి జాతర విశేషాలను వివరించారు. దుబ్బ రాజన్న స్వామి ఆశీస్సులతో జాతర విజయవంతంగా జరగాలని మంత్రి బండి సంజయ్ కుమార్ ఆకాంక్షంచారు. ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా నిర్వహించే దుబ్బ రాజన్న స్వామి జాతర ప్రాంత ప్రజల భక్తి విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోందని గ్రామ పెద్దలు తెలిపారు. జాతరకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 17, 18 తేదీల్లో జరగనున్న దుబ్బ రాజన్న స్వామి జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దైవకృప పొందాలని గ్రామస్తులు ప్రజలకు హృదయపూర్వక ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో పూజారి మాసం మల్లేశం. రొండి శేఖర్. బండి రజనీకాంత్. బండి రాజు. తదితరులు ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

**వేములవాడ ఆసుపత్రి సూపరిండెంట్ డా. రవీందర్**

**కాయకల్ప కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యంపై అవగాహన ర్యాలీ**




వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా: ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో స్వచ్ఛతను ఒక బాధ్యతగా స్వీకరించాలని, పరిశుభ్రమైన పరిసరాలతోనే వ్యాధులను దూరం చేసుకోవచ్చని వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రవీందర్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'కాయకల్ప' కార్యక్రమంలో భాగంగా గురువారం ఆసుపత్రి ప్రాంగణంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ విద్యార్థినులు మరియు సిబ్బంది కలిసి పారిశుధ్యం ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేశారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు రోగులకు నాణ్యమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో వైద్య సేవలు అందించడమే కాయకల్ప లక్ష్యమని ఈ సందర్భంగా వైద్యులు చర్చించారు. అనంతరం ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ విద్యార్థినులు కలిసి వేములవాడ పట్టణ వీధుల్లో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. 'స్వచ్ఛ భారత్ – స్వస్థ భారత్ణ అంటూ నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపారు. చెత్తను రోడ్లపై వేయకుండా నిర్దేశించిన ప్రాంతాల్లోనే వేయాలని, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పెంచలయ్య, అనిల్, తిరుపతి, ప్రణతిలతో పాటు ఆసుపత్రి సిబ్బంది నాగరాజు, అంజమ్మ, ఝాన్సీ, బ్లోసమ్, సానిటరీ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.




## రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన క్రీడా అధికారి అజ్మీరా రాందాస్‌కి TGPETA క్యాలెండర్ అందజేత

B.SO (FAC) త్వరలో జరగబోయే జవీ ఎబజూ =ూవీణూూ క్రీడల నిర్వహణ కోసం సుదీర్ఘంగా చర్చించడం జరిగినది. వ్యాయామ ఉపాధ్యాయుల సందేహాల నివృత్తి కోసం ఫిజికల్ మీటింగ్ ఏర్పాటు చేయవలసిందిగా కోరడం జరిగినది. కలెక్టర్ కి లెటర్ పెట్టడం జరిగింది. కలెక్టర్ అప్రూవల్ చేయగానే రేపే మీటింగ్ ఏర్పాటు చేస్తానని తెలపడం జరిగింది. లేని యెడల సంక్రాంతి పండుగ తరువాత మీటింగ్ ఉంటుందని తెలపడం జరిగినది. కార్యక్రమంలో TGPETA జిల్లా అధ్యక్షులు తడకల సురేష్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి శ్రీనివాస్, కోశాధికారి శ్యాంసుందర్ పాల్గొన్నారు.

## వేములవాడలో బిటి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**తీరనున్న దుమ్ము కష్టాలు.. కోరుట్ల బస్టాండ్ నుండి చెక్కపల్లి వరకు కొత్త రోడ్డు**



వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి) : వేములవాడ పట్టణ ప్రజలకు, వ్యాపారులకు ఎట్టకేలకు దుమ్ము ధూళి నుండి విముక్తి కలగనుంది. పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ నుండి చెక్కపల్లి బస్టాండ్ వరకు సుమారు 600 మీటర్ల మేర నూతన బిటి రోడ్డు నిర్మాణ పనులు గురువారం ప్రారంభమయ్యాయి గత నెల రోజుల క్రితం కాంట్రాక్టర్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా మట్టిని తొలగించి వదిలేశారు. దీనివల్ల వాహనాలు వెళ్తున్నప్పుడు విపరీతమైన దుమ్ము లేచి అటువైపుగా వెళ్లే పాదచారులు, స్థానిక నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా రోడ్డు పక్కన ఉన్న దుకాణదారులు దుమ్ము వల్ల తమ వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ వచ్చారు. ప్రజల ఇబ్బందులను గమనించిన అధికారులు, కాంట్రాక్టర్ నేడు చెక్కపల్లి బస్టాండ్ నుండి పాత రోడ్డును తొలగించి కొత్త బిటి రోడ్డు వేసే పనులను మొదలుపెట్టారు. ఆధునిక యంత్రాలతో పనులు చకచకా సాగుతున్నాయి. పట్టణవాసులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ రోడ్డు పనులు ఎట్టకేలకు పట్టాలెక్కడంతో పట్టణ ప్రజలు, షాపుల యజమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాణ్యతతో కూడిన రోడ్డును త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

# ఎరువుల పంపిణీలో ఇబ్బందులు రావద్దు



**జిల్లాలో కొరత లేదు**

**యూరియా పంపిణీ, ఇతర అంశాల పరిశీలనకు జిల్లా, మండల టాస్క్ ఫోర్స్ టీమ్ ఏర్పాటు**

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**హాజరైన ఎస్పీ మహేష్ బి గీతే**

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి): జిల్లాలో ఎరువుల కొరత లేదని, పంపిణీలో ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యూరియా పంపిణీ, ఇతర అంశాల పరిశీలన, జిల్లా, మండల టాస్క్ ఫోర్స్ టీమ్ ఏర్పాటు తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి గురువారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతేతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 1,87,000 ఎకరాల్లో వివిధ పంటల సాగు అవుతున్నాయని, దానికి 21 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని తెలిపారు. ఇప్పటిదాకా 13 వేల మెట్రిక్ టన్నుల యూరియా విక్రయాలు జరిగాయని వెల్లడించారు. ఇంకా రెండు వేల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. యూరియా ఇబ్బందులు రాకుండా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఆపేరల పార్కులో నిల్వ చేశామని వెల్లడించారు. పంటల సాగుకు అనుగుణంగా ఎరువులు తెప్పిస్తున్నామని వివరించారు. పీ ఏ సీ ఎస్, ఐకేపీ, డీసీఎంఎస్, ప్రైవేట్ ఫెర్టిలైజర్ డీలర్లు ఈపాస్ యంత్రాల ద్వారానే ఎరువులు విక్రయించాలని, రిజిస్టర్లలో పట్టాదారు పాసుపుస్తకం రైతుల వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. పీఏసీఎస్ ల వద్ద రైతుల కోసం షామియానా ఏర్పాటు చేయాలని, తాగునీటి వసతి కల్పించాలని ఆదేశించారు.

### టాస్క్ ఫోర్స్ టీమ్ లు తనిఖీ చేయాలి

జిల్లాలో ఎరువుల పంపిణీ, నిలువలు తదితర అంశాలను టాస్క్ ఫోర్స్ టీమ్ లు తనిఖీ చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. మండల, జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటు చేస్తున్నామని, జిల్లా స్థాయి టీమ్ లో కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా సహకార అధికారి, డి ఆర్ డి ఓ, మార్క్ ఫెడ్ డిఎం తదితరులు ఉంటారని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. అలాగే మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్ టీమ్ లో తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి, ఎస్ హెచ్ ఓ ఉంటారని వెల్లడించారు మండల స్థాయి టాస్క్ ఫోర్స్ టీం తమ పరిధిలోని రెండు షాపులను రోజూ తనిఖీ చేయాలని సూచించారు. ఆయా షాపులలో ఉదయం స్టాక్ నిలువలు, రాత్రి స్టాక్ నిలువల రిజిస్టర్లు తనిఖీ చేయాలని ప్రస్తుతం రిజిస్టర్ లో స్టాక్ నిలువలు దుకాణంలో నిలువలు పరిశీలించాలని ఆదేశించారు. ఏమైనా తేడాలు ఉంటే మండల వ్యవసాయ అధికారి ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎరువుల దుకాణాల వద్ద రద్దీని నియంత్రించాలని, ఎరువుల కొరత ఉందని చేసే అసత్య ప్రచారాలను నియంత్రించాలని సూచించారు.

ఎరువులు వ్యవసాయానికి వినియోగించేలా చూడాలని, పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు వాడకుండా పర్యవేక్షంచాలని టాస్క్ ఫోర్స్ టీంలకు ఎస్పీ మహేష్ బి గితే సూచించారు. అనవసర ఆందోళనలు, అసత్య ప్రచారాలు చేసే వారిపై దృష్టి సారించాలని ఆదేశించారు. సరైన లైసెన్స్ లేకుండా ఎరువుల విక్రయాలు, నకిలీ యూరియా విక్రయాల పై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ గీత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్ష

కరీంనగర్,జనవరి08(వాయిస్ టుడే):జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్డులోని శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆలయ చైర్మన్లు,దేవాదాయ శాఖ అధికారులు,అర్చకులతో సమీక్షంచారు.వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 నుంచి 30 వరకు నిర్వహించనున్నారు.ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాల నిర్వహణపై కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు,షామియానాకు, క్యూ లైన్లు,బారికేడ్లు తదితర అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలని, ఆహార వ్యర్థాలు రోడ్లపై పడేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు.భక్తుల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ట్రాఫిక్,పోలీస్,ఫైర్,రెవెన్యూ, మున్సిపల్ తదితర విభాగాలు సమన్వయంతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని పేర్కొన్నారు.క్యూలైన్లు ఏర్పాటు చేసి బారికేడ్లతో బందోబస్తు నిర్వహించాలన్నారు.స్టేజి, లైటింగ్,సౌండ్, డెకరేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఆలయ చైర్మన్లు చకిలం శ్రీనివాస్,చకిలం గంగాధర్,ఈవో సుధాకర్, ఆలయ అర్చకులు నాగరాజు పాల్గొన్నారు.



## తీగలగుట్టపల్లి ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

కరీంనగర్,జనవరి 08(వాయిస్ టుడే): ప్రతిమ ఫౌండేషన్,వికాస తరంగిణి, తీగలగుట్టపల్లి 1వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రస్తుత 2వ డివిజన్ తీగల గుట్టపల్లిలోని బస్తీ దవాఖానాలో నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.తీగలగుట్టపల్లి డివిజన్ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరానికి భారీగా తరలివచ్చి,వివిధ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఉచిత వైద్య శిబిరంలో 2డి ఎకో,ఈసీజీ,పాప్స్ మీయర్,మామోగ్రఫీ అన్ని రకాల ఎక్స్రేలు,కళ్ళకు సంబంధించిన అన్ని వైద్య పరీక్షలను డాక్టర్లు నిర్వహించి, అవసరమైన మందులను అందించారు.మరి కొంతమందికి రోగులకు వైద్య సలహా,సూచనలను తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ డివిజన్ లోని ప్రజల ఆరోగ్య రక్షణ కోసం తనవంతుగా సహకారం అందించాలనే లక్ష్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఉచిత వైద్య శిబిరానికి డివిజన్ ప్రజలందరూ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు.డిప్యూటీ డిఎంహెచ్ఓ రాజగోపాల్ ఈ ఉచితవైద్య శిబిరాన్ని సందర్శించారు.శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో వికాస తరంగిణి తీగలగుట్టపల్లి శాఖ07ఆధ్వర్యంలో ప్రతిమ ఫౌండేషన్ వారితో కలిసి నిర్వహించిన ఫ్రీ హెల్త్ క్యాంపులో చీఫ్ కోఆర్డినేటర్ అరణీ చరణ్ రావు,పిఆర్ఓ సాదుల భాస్కర్,ఆరోగ్య వికాస్ కోఆర్డినేటర్ గోపగోనిస్వర్ణలత ప్రజ్ఞ,కోఆర్డినేటర్ వెంకటలక్ష్మి సంస్కార్ కోఆర్డినేటర్ అమల,వికాస తరంగిణి సభ్యులు ప్రతిమ మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్, ప్రతిమ సిబ్బంది పాల్గొన్నారు.

## వరద వెల్లి గ్రామ సర్పంచ్‌కు ఘన సన్మానం



బోయినపల్లి జనవరి 8 (వాయిస్ టుడే ప్రతినిధి): జెడ్ పి హెచ్ ఎస్ వరదవెల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందము ఆప్ కమిటీ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు అందరూ కలిసి పాఠశాలలో వరద వెల్లి గ్రామపంచాయతీకి నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ చల్లా శ్రీనివాసరెడ్డి నీ మరియు నూతనంగా ఎంపికైన గ్రామ ఉపసర్పంచ్ మందాల వరుణ్ ను ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై చక్కని విద్యను పొంది, జ్ఞానాన్ని పొంది చక్కని ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని ఉద్బోధించారు. అలాగే పాఠశాల కావలసినటువంటి మౌలిక సదుపాయాలైన అన్ని వసతులని సమకూర్చుతానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం సర్పంచ్ ను అభినందించారు.



## నియోజకవర్గంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల పర్యటన

కరీంనగర్,జనవరి 08(వాయిస్ టుడే): మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ నగరంలో విస్తృతంగా పర్యటించారు. మొదటగా కరీంనగర్ నగరంలోని ఆరేపల్లిలో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ చేశారు.ఆరేపల్లి శివారులోని స్మశాన వాటికలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.తదనంతరం ఎన్టీఆర్ చౌరస్తాలో గల కియా కార్ షోరూమ్ లో నూతన మోడల్ సెల్టాస్ కార్ ను ప్రారంభించారు.అక్కడినుండి కృష్ణానగర్ చేరుకుని నూతనంగా ఏర్పాటుచేసిన సొసైటీ టీ స్టాల్ ను ప్రారంభించారు.కార్యక్రమానంతరం క్యాంపు కార్యాలయానికి చేరుకున్న వారు నియోజకవర్గంలోని సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. దాంతోపాటు మేదరి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ఆవిష్కరించారు.పటేల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించనున్న క్రికెట్ లీగ్ కు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

## ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల సందర్శన



కరీంనగర్,జనవరి 08 (వాయిస్ టుడే)శాతవాహన యూనివర్సిటీ సమీపంలోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు.ఆశ్రమ పాఠశాల తరగతి గదులు, డైనింగ్ హాల్,కంప్యూటర్ గది, హాస్టల్ తదితర వసతులను పరిశీలించారు. విద్యార్థులు ఏయే రంగాల్లో ఉత్సాహంగా ఉన్నారో వాటిలో శిక్షణ ఇప్పించేందుకు కృషి చేయాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.సంగీతం, గానంలో మరింతగా శిక్షణ ఇవ్వాలని మ్యూజిక్ టీచర్ కు సూచించారు.పెయింటింగ్స్, అల్లికలు వంటి కళల్లో రాణిస్తున్న వారికి వివిధ సదుపాయాలు కల్పించాలని, అవసరమైన మెటీరియల్ సమకూర్చాలని అన్నారు. బధిర విద్యార్థులు సైతం విభిన్న రంగాల్లో రాణించాలనే ఉద్దేశంతో కుట్టు మిషన్, కంప్యూటర్ రంగంలో శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ఇందుకోసం ఒకేషనల్ టీచర్లను కేటాయించామని తెలిపారు.ఈ రకమైన శిక్షణల వల్ల వారు భవిష్యత్తులో విభిన్న రంగాల్లో స్థిరపడతారని,మార్కెటింగ్ పై కూడా అవగాహన వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, ప్రిన్సిపాల్ భాస్కర్,సంగీత ఉపాధ్యాయుని సరళ పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్

**చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ టి.పర్శారాములు**

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాలతో, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ సూచనల మేరకు సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి, ఇూూా పి.లక్ష్మణాచారి సమన్వయంతో రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా రోడ్డు సురక్ష అభియాన్‌ఉ2026 పైన గురువారం సిరిసిల్ల పట్టణంలోని విద్యానగర్ చౌరస్తాలో జిల్లా రవాణా శాఖ మరియు ట్రాఫిక్ పోలీసులతో సంయుక్తంగా అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చీఫ్ ూూణజూ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ వాడుతూ వాహనం నడపకూడదని, రోడ్డు ప్రమాదాల ద్వారా అమూల్యమైన ప్రాణ నష్టం జరగకుండా ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి వి. లక్ష్మణ్, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపెల్లి శ్రీనివాసరావు, ఆర్టీఏ సభ్యులు సంగీతం శ్రీనాథ్, ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, న్యాయవాదులు ఆడెపు వేణు, శ్రీ.కడగండ్ల తిరుపతి, రాగుల కరుణాకర్ లు పాల్గొన్నారు.

## లంబాడిల ఇండ్లను కూల కొట్టిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు వేయాలి



**లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ కాట్రోత్ రవీందర్ నాయక్**

పిట్లం జనవరి 8(వాయిస్ టుడే): రంగారెడ్డి జిల్లా,మొయినా బాద్ మండలం, పెద్ద మంగళారం గ్రామ పంచాయతీ, సర్వే నెంబరు 210,211,212లో రాఘవేంద్ర సొసైటీ 1986లో వెంచర్ వేసి ప్లాట్లు చేసి 150 మందికి అమ్మారు. ఈ ప్రయివేటు భుమిలో గత కొంత కాలంగా కొందరు లంబాడి, గిరిజన కులాలకు చెందిన వారు మొయినా బాద్ మున్సిపల్ అనుమతితో పక్కా ఇల్లు కట్టుకొని నివసిస్తున్నారు.అయితే కొందరు స్థానిక రాజకీయ పార్టీల కు చెందిన నాయకులు ఈ విలువైన భూమిపై కన్నేసి కాజెయాలని తిరుపతి రెడ్డితో చేతులు కలిపి గత నెల డిసెంబరు 30, 2025 న రాత్రి తెల్లవారు ఝాము 3 గంటలకు మున్సిపల్ సిబ్బందితో పాటు,పోలీసులు,బౌన్సర్లు అక్రమంగా వచ్చి అక్కడ ఉంటున్న వాళ్ళను కొట్టి, ఇళ్ళను కూల్చారని లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ కాట్రోత్ రవీందర్ నాయక్ అన్నారు.జాతీయ ఎస్టీ కమిషన్,రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ లకు ఫిర ఫిర్యాదు చేస్తాశీ అన్నారు. పేద లంబాడిలనే కనికరం లేకుండా. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా.. తెల్లవారుజామున నిద్రలో ఉన్న వారిని రోడ్డున పడేసింది రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కారు సామాన్లు కూడా తీసుకోనివ్వకుండా బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేసింది.పిల్లాపాపలతో లంబాడి మహిళలు, వృద్ధులు రోడ్డున పడి విలపిస్తున్నారు.”నేను గర్భిణీని అని చెప్పిన కూడా చూడకుండా పోలీసులు కడుపు మీద కాలుతో తన్నారు ఆ నొప్పులు భరించలేక రాత్రంతా ఆసుపత్రిలోనే ఉన్నారూ.ఈ దౌర్జన్యం వెనుక రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఉన్నాడు అని అక్కడి ప్రజలు ఆరోపిస్తూన్నారు లంబాడీలు ఇక్కడ ఉండకూడదనే కుట్రతోనే వాళ్ల ఇల్లు కూలుస్తున్నారు” అని బాధితులు ఏడుస్తూ తెలిపారు.తమ కుటుంబ ప్రయోజనాల కోసం ఫామ్ హౌస్ నిర్మించడం కోసం నిరుపేద లంబాడి గిరిజనుల ఇండ్లను కూల్చి వారి భూములను దౌర్జన్యంగా గుంజుకుంటున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న తిరుపతిరెడ్డి పైన చర్యలు తీసుకోవాలని వారిపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తక్షణమే అరెస్టు చేయాలని లంబాడిల ఐక్యవేదిక డిమాండ్ చేస్తుందని అన్నారు.



## మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రిజిస్ట్రేషన్ ఛార్జీలు ఉండవు

**- ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య**

మెట్పల్లి ప్రతినిధి జనవరి:08 ( వాయిస్ టుడే): మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ లు తీసుకునే విద్యార్థులకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు ఉండవని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే వేంకయ్య ప్రకటించారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం రోజున బడి - బాట కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.సంజీవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య మాట్లాడుతూ, దోస్త్ ద్వారా కళాశాలలో అడ్మిషన్ లు జరుగుతాయని,ఆ సమయంలో విద్యార్థులకు మొదటి దశలో రిజిస్ట్రేషన్ ఛార్జీల పేరుతో సుమారు 200 రూపాయలను ప్రభుత్వానికి చెల్లించ వలసి ఉంటుందని, రెండవ దశలో మాత్రం సుమారు 400 రూపాయలు చెల్లించ వలసి ఉంటుందని అన్నారు.అందువల్ల మొదటి దశలోనే విద్యార్థులు అధిక సంఖ్యలో చేరాలని హితవు పలికారు.ఈ కళాశాలలో చేరిన విద్యార్థులకు ఆ రిజిస్ట్రేషన్ ఛార్జీలను తామే భరిస్తామని స్పష్టం చేశారు.పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య ప్రకటించారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న మాట్లాడుతూ, విద్యార్థులకు జ్ఞానాన్ని అందించి, పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తామని అన్నారు. అనంతరం కళాశాల అకాడమిక్ కో - ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కళాశాల కామర్స్ హెచ్. ఓ .డి. ఏ.మనోజ్ కుమార్ తో పాటు లెక్చరర్లు అంజయ్య, శ్రీకాంత్ తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లు మధు, సంతోష్, రికార్డు అసిస్టెంట్ శ్రీనివాస్, విద్యార్థినీ విద్యార్థులు తదితర లు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం 9 జనవరి 2026

## తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీల అధ్యయన కమిటీలలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ చోటు



కరీంనగర్,జనవరి 08(వాయిస్ టుడే): తెలంగాణ జాగృతి నూతన రాజకీయ పార్టీగా రూపాంతరం చెందే క్రమంలో రాష్ట్రంలో వివిధ రాజకీయ పార్టీలు తీసుకున్న నిర్ణయాలు,వాటిని అమలు పరిచిన విధానాలు, ప్రజా క్షేత్రంలో వారు ఇచ్చిన హామీలు, వాటి అమలు పనితీరు మీద అధ్యయనం చేయడానికి ఐదుగురు రాష్ట్రస్థాయి నాయకులతో పాటు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ఆ కమిటీలో సభ్యుడిగా నియమించారు.కరీంనగర్ జిల్లాలో ప్రధానంగా బిసి ఉద్యమాన్ని బలోపేతం చేయడం బిఆర్ఎస్ పార్టీని వదిలి కవితతో నడవడం మొదటినుండి కవితకు కరీంనగర్ జిల్లాలో నమ్మకస్తుడిగా,బహుజన నాయకుడిగా కవితకు అత్యంత విధేయుడిగా ఉన్న గుంజపడుగు హరిప్రసాద్ ను తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ పార్టీల పని విధానం మీద అధ్యయనం చేయనున్న కమిటీలో సముచిత స్థానం కల్పించడం పట్ల కరీంనగర్ జిల్లా జాగృతి పలువురు నాయకులు అధ్యక్షరాలు కవితకు ధన్యవాదాలు తెలియజేశారు.కవిత నాయకత్వంలో రాష్ట్రంలో సామాజిక తెలంగాణ సాధన ధ్యేయంగా,బడుగు బలహీన వర్గాల నాయకులను కలుపుకుని,తెలంగాణ జాగృతి బలోపేతానికి వారు చేస్తున్న కృషికి గానుఅబశ్రీశ్రీ వారిని ఈ రాష్ట్రస్థాయి కమిటీలో కవిత నియమించారని జిల్లా నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షరాలు కల్వకుంట్ల కవితక్క ప్రజల మద్దతుతో నూతన పార్టీకి కావాల్సిన అన్ని విషయాలను గ్రహించడం కోసం సుమారు ముప్పై అంశాలపైన వివిధ రంగాలలో అధ్యయనం కోసం ముప్పై మూడు కమిటీలను వేశారు.అందులో ప్రధానమైన రాజకీయ పార్టీల అధ్యయనం మీద వేసిన కమిటీలో నాన్ను సభ్యుడిగా నియమించిన జాగృతి అధ్యక్షరాలు కవితక్క గారికి నా హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను అని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

## బోర్డు ఇక్కడ అడ్రస్ ఎక్కడో అయినా పట్టని అధికారులు

### ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలల ఇష్టారాజ్యం

### వెంటనే తగు చర్యలు తీసుకోవాలి

### బీసీ ఉద్యమ నాయకుడు పురమళ్ళ విశ్వం



కరీంనగర్,జనవరి08( వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణంలో పాఠశాలలు, కళాశాలలు ఇష్టారీతిగా నడుపుతున్నారని,అడ్రస్ ఉన్న ప్రదేశంలో ఉండాల్సిన పాఠశాలలు, కళాశాలలు ఇష్టారీతిగా ఇతర ప్రదేశాల్లో నడుపుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని బీసీ ఉద్యమ నాయకుడు పురమళ్ళ విశ్వం ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిచో ఆ పాఠశాలలు, కళాశాలల ముందు ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. పాఠశాలల్లో కార్పోరేట్ విద్య అంటూ ఊదర కొడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదన్నారు.ఇప్పటికైనా అడ్రస్ మార్చి నడుపుతున్న పాఠశాలలు, కళాశాలల పై చర్యలు తీసుకోవాలన్నారు.



## మత్స్యశాఖ సంఘంలో 207మంది గిరిజనులను సభ్యత్వం

కామేపల్లి: గిరిజనులు, గిరిజనేతరులు ఒక కుటుంబంలా కలిసిమెలిసి ఆర్థికంగా బలోపేతం కావాలని మాజీ జడ్పీటీసీ, మాజీ డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ అన్నారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోని కొండాయిగూడెం మత్స్య శాఖ సహకార సంఘంలో నూతనంగా చేరిన వారికి గురువారం సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు. ఖమ్మం జిల్లాలో ఏజెన్సీ ఏరియా ప్రాంతాల్లో తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారం మత్స్యశాఖ సంఘంలో 207మంది గిరిజనులను సభ్యులుగా చేర్చుకున్నామన్నారు. వారంతా ఐటీడీఏ, మత్స్య శాఖ ద్వారా చేపలు పట్టడం, వల విసరడం, మార్కెటింగ్ చేయడం లాంటి వాటిని నేర్చుకున్నారని అన్నారు. ప్రతి ఏడాది చెరువుల్లో చేప పిల్లలను పెంచుకోవాలని, దీనికోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అనేక రాయితీలు, బీమా సౌకర్యం కల్పించిందన్నారు.



# కాంగ్రెస్,బీఆర్ఎస్ పాలకుల పాపాలే తెలంగాణకు శాపాలైనయ్

### నీళ్లు నిధులు నియామకాల ట్యాగ్ లైన్‌తోనే దోపిడీకి తెరదీశాయ్

### కేసీఆర్ పాలనలో తెలంగాణకు తీరని నష్టం వాటిల్లింది

### పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పునర్విభజన చట్టంలో చేర్చనేలేదు

### హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్,జనవరి 08(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రానికి రావలసిన గోదావరి,కృష్ణ నదీ జలాల కేటాయింపులో గత ప్రభుత్వాల తప్పిదం వల్ల తీరని అన్యాయం జరిగిందని కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు.కరీంనగర్ పట్టణంలో కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ గత వారం రోజుల నుండి తెలంగాణ రాష్ట్రంలో మరియు ఆంధ్రప్రదేశ్ లో గోదావరి కృష్ణ నదుల జలాల ఆరోపణలు రాజకీయ డ్రామాలు నడుస్తున్నాయి అన్నారు. కాంగ్రెస్ పార్టీ మరియు బిఆర్ఎస్ పార్టీలు నదీజలాల పంపిణీలో ప్రేక్షక పాత్ర వహించాయని,తెలంగాణ రాష్ట్రంలో అన్యాయాలపై బీజేపీ మాత్రమే పోరాడింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ హయంలో ఎలాంటి ఉద్యమాలు చేయలేదు. కేంద్రం నుండి నిధులు తెచ్చి తెలంగాణను కాపాడము.బిఆర్ఎస్ వ్యతిరేకత వల్ల మాత్రమే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది తప్ప కాంగ్రెస్ చేసింది ఏమి లేదు.నీళ్లు,నిధులు, నియామకాలే తెలంగాణ ఏర్పాటుకు నాంది.నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ. ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్ లో గల 6 ప్రాజెక్టులలో పాలమూరు రంగారెడ్డి నిర్మాణం లేదు.అలాంటిది కేంద్ర ప్రభుత్వం తప్పిదం ఎలా అవుతుంది అన్నారు.తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఎత్తి చూపింది బీజేపీయే.అపెక్స్ కౌన్సిల్ ఏర్పాటుకు కృషి చేసింది బీజేపీయే.కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో తెలంగాణకు తీరని నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తంచేశారు.అసెంబ్లీ సాక్షగా సీఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలాడారు. పాలమూరు రంగారెడ్డి విషయంలో బీఆర్ఎస్ తీరుపై ఉద్యమం చేసింది బీజేపీయే.ఆనాడు కాంగ్రెస్ ఎన్నడైనా ఉద్యమాలు చేసిందా?కేసీఆర్ పై ఒత్తిడి తెచ్చి మెడలు వంచింది బీజేపీయే. తెలంగాణకు అన్యాయం జరగొద్దని అనేక మీటింగ్ లు పెట్టింది కేంద్రమే.తెలంగాణకు నీళ్ల అన్యాయం చేసిన మొట్టమొదటి దోషి కాంగ్రెస్సే. ఉమ్మడి ఏపీలో క్రిష్ణా వాటాలో 811 టీఎంసీలుంటే,ఏనాడూ తెలంగాణకు 200 టీఎంసీలకు మించి నీటిని వాడుకోకుండా ఇక్కడి ప్రజలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్సే. గోదావరిలో 1486 టీఎంసీల నీటి వాటా ఉంటే,తెలంగాణలో ఎన్నడూ 500 టీఎంసీలకు మించి వాడుకోలేదు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంపై సీఎం రేవంత్ అబద్దాలాడారు.రాష్ట్ర విభజన యాక్ట్ లోనూ తెలంగాణకు అన్యాయం చేసింది కాంగ్రెస్సే.ఏపీ పునర్విభజన యాక్ట్ సెక్షన్ 89 ప్రకారం.రాష్ట్ర విభజన నాటికి నిర్మాణంలో,ప్లాన్ లో ఉన్న నీటి ప్రాజెక్టులపై అభ్యంతరం తెలపొద్దని స్పష్టంగా ఉంది. ఆ సెక్షన్ లో ఏపీలోని 4, తెలంగాణలోని 2 ఆన్ గోయింగ్ ప్రాజెక్టులను పొందుపర్చారు. మరి తెలంగాణలోని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పొందుపర్చలేదు?వైఎస్ పాలనలో పోతిరెడ్డిపాడు ద్వారా ప్రతిరోజు సగటున 4 టీఎంసీల నీటిని ఏపీకి తరలిస్తే ఎందుకు ఆపలేకపోయారు?. నీళ్ల విషయంలో పదేళ్ల కేసీఆర్ పాలనలోనూ తెలంగాణకు మరణ శాసనమైంది. నీళ్లు నిధులు నియామకాలనే ట్యాగ్ లైన్ పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్నరు. కేసిఆర్ సీఎం అయిన కొత్తలో "తెలంగాణకు కేసీఆర్ అనే అణుబాంబు ఉంది.చంద్రబాబు. నీ ఆటలు సాగవ్.."అని డాంబికాలు పలికిండు. అవన్నీ పిట్టల దొర మాటలేనని తేలిపోయింది. ఏపీ ప్రభుత్వానికి అమ్ముడుపోయి ఆనాడు కేసీఆర్ క్రిష్ణా జలాలను తాకట్టు పెట్టిండు.క్రిష్ణా జలాల్లో తెలంగాణకు 575 టీఎంసీల వాటా రావాల్సి ఉంటే 299 టీఎంసీలకే ఒప్పుకుని సంతకం చేసి దక్షణ తెలంగాణకు తీరని ద్రోహం చేసిన మోసగాడు కేసీఆర్. ఏపీకి కేసీఆర్ అమ్ముడపోయి అపెక్స్ కౌన్సిల్ సాక్షగా 299 టీఎంసీల నీళ్లు చాలని చేసిన సంతకాల ఒప్పందాన్ని మొట్టమొదట బయటపెట్టిందే నేను. ఎవరిని అడిగి 299 టీఎంసీల నీళ్లు చాలని ఒప్పుకున్నారు? అదేమైనా కేసీఆర్ జాగీరా? ఇప్పటికీ నోరు మెదపని మూరు?డు కేసీఆర్.

తెలంగాణ వచ్చాక పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని 4.3 టీఎంసీల నుండి ఏకంగా 13.7 టీఎంసీలకు పెంచినా నోరు మెదపని సన్నాసి కేసీఆర్. ప్రజలను డైవర్ట్ చేసేందుకు "కాళేశ్వరం" పేరుతో కూలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో దోపిడీకి స్కెచ్ వేసిన నాయకుడు కేసీఆర్. రూ.30 వేల కోట్ల ప్రాజెక్టును రూ.లక్ష కోట్లకు పెంచి వేల కోట్లు దోచుకున్న దోపిడీ దొంగ కేసీఆర్. రెండోసారి అధికారం చేపట్టాక పాలమూరు రంగారెడ్డి పేరుతో రూ.27 వేల కోట్లు ఖర్చు చేసి చుక్క నీరియ్యని దుర్మార్గుడు కేసీఆర్. రూ.80 వేల కోట్ల ప్రతిపాదనలతో రూపొందించిన పాలమూరు ప్రాజెక్టులో భూసేకరణ, డిస్ట్రిబ్యూటరీల అంశాలే లేవు. ఇదేందని నిలదీస్తే.లక్షన్నర కోట్లతో పాలమూరు రంగారెడ్డి అంచనాలు పెంచి దోచుకోవాలనుకున్నడు.కేసీఆర్ సర్కార్ అవినీతి,అక్రమాలను బయటపెడుతున్న కల్వకుంట్ల కవితకు హ్యాట్సాఫ్.ఎవరు అవినీతి, అక్రమాలు బయపెట్టినా కేంద్రం వారికి సహకరిస్తుంది.రోజా ఇంట్లో దావత్ వెనుక ఉన్న మర్మమేందో కూడా కవిత బయటపెట్టాలని కోరుతున్నా. సిగ్గు లేకుండా ఇయాళ కాంగ్రెస్, బీఆర్ఎస్ అసెంబ్లీ సాక్షగా బూతులు తిట్టుకుంటూ, అబద్దాలాడుతూ ప్రజలను మోసం చేస్తున్నాయి. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపింది మేమేనని బాకాలు కొడుతున్న కాంగ్రెస్ దమ్ముంటే రుజువు చేయగలదా? తెలంగాణకు న్యాయం చేసే విషయంలో కేంద్రం నిరంతరం సహకరిస్తూనే ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల రమేష్,పార్లమెంటరీ ఇంచార్జి ప్రవీణ్ రావు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## టిక్కెట్ ఎవరికి ఇచ్చినా గెలిపిస్తాం

### సర్వే ఆధారంగానే టిక్కెట్లు ఇవ్వండి

### గడప గడపకూ వెళ్లి కేంద్రం చేసిన అభివృద్దిని వివరించి ఓట్లు అడుగుతాం

### కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు బాసటగా నిలిచిన కరీంనగర్ కార్పోరేషన్ బీజేపీ నాయకులు



కరీంనగర్,జనవరి 08(వాయిస్ టుడే): "అన్నా...టిక్కెట్ ఎవరికి ఇచ్చినా మా డివిజన్ లో బీజేపీ అభ్యర్థినే గెలిపిస్తాం.దయచేసి సర్వే ఆధారంగానే టిక్కెట్లు ఇవ్వండి.మాకు టిక్కెట్ రాకపోయినా నారాజ్ కాబోం. రెబల్ గా పోటీ చేయబోం.కలిసికట్టుగా ప్రచారం చేసి కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేస్తాం" అంటూ కరీంనగర్ కార్పొరేషన్ కు చెందిన బీజేపీ నాయకులంతా ముక్తకంఠంతో నినదించారు. కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ అధ్యక్షతన కరీంనగర్ కార్పొరేషన్ బీజేపీ నాయకుల సమావేశానికి జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి,మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు,కోమాల ఆంజనేయులు,మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్,బోయినపల్లి ప్రవీణ్ రావు,వాసాల రమేశ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ సంక్రాంతి తరువాత ఏ క్షణమైనా మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ వెలువడే అవకాశం ఉందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ లో బీజేపీకి మంచి వాతావారణం ఉందని, ప్రజలంతా బీజేపీవైపు చూస్తున్నారని చెప్పారు. టిక్కెట్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు.తాను ఎవరికీ టిక్కెట్లు ఇస్తానని హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు.కొంతమంది తన కుటుంబ సభ్యుల ద్వారా టిక్కెట్లు కావాలంటూ ఒత్తిడి చేయిస్తున్నారని, అలాంటి వారికి టిక్కెట్ ఇవ్వబోనని తేల్చి చెప్పారు. బీజేపీలో కుటుంబ సభ్యుల జోక్యం ఉండబోదని స్పష్టం చేశారు.టిక్కెట్ల కేటాయింపులో ఏయే అంశాలను పరిగణలోకి తీసుకోవాలో సూచనలు ఇవ్వాలని ఈ సందర్భంగా నాయకుల నుండి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.దీంతోపాటు గడప గడపకూ వెళ్లి కేంద్రం చేసిన అభివృద్దిని వివరించి ఓట్లు అడుగుతామని చెప్పారు. బీజేపీకి ఓటేయకపోతే కరీంనగర్ ప్రజలకు జరిగే నష్టాన్ని వివరిస్తామని తెలిపారు. ప్రజల్లో బీజేపీకి మంచి వాతావరణం ఉన్న నేపథ్యంలో బయట పార్టీల నుండి ఎంతో మంది నాయకులు రావడానికి ప్రయత్నిస్తున్నారని,అందులో అవినీతిపరులను, కబ్జాదారులను మాత్రం చేర్చుకోవద్దని కోరారు.



## దివ్యాంగుల అభ్యున్నతికి ప్రత్యేక కార్యాచరణ అమలు: కలెక్టర్

ఖమ్మం: జిల్లాలో దివ్యాంగుల అభ్యున్నతికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఈ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కారణంగా నెల రోజులు ఆలస్యంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని చెప్పారు. దివ్యాంగుల సంక్షమానికి అధికార యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. దివ్యాంగుల వివాహ ప్రోత్సాహకానికి సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన నిధులు, అర్హులైన వారికి అందేలా చూడాలని అధికారులకు సూచించారు. స్కాలర్ షిప్, దివ్యాంగులకు అవసరమైన పరికరాల పంపిణీలో లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షమ అధికారిణి విజేత, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ. డా.వేణుమాధవ్, డీహెచ్ఈడబ్ల్యూ సమీన్, దివ్యాంగ సంఘ ప్రతినిధులు, స్వచ్ఛంధ సంఘ సభ్యులు, దివ్యాంగులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

